# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 5, నవంబర్ 2024 | 16 పేజీలు


## ప్రజల గొంతు తడిపే అద్భుత స్కీం అమృత్



2లో...

- ప్రతి ఇంటికీ నీరు అందించాలన్నదే మా లక్ష్యం
- అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా పనిచేస్తాం
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్‌లో అమృత్ 2 పథకాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి
- హాజరైన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

కరీంనగర్, ప్రభాతవార్త: ప్రజల గొంతు తడిపే అద్భుతమైన పథకం అమృత్ అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.




2 లో..

## రోడ్ల పైనే అక్రమ నిర్మాణాలు

- అనుమతులు రాకముందే నూతన నిర్మాణాలు ప్రారంభం
- రెండు అంతస్తుల పర్మిషన్ నాలుగు అంతస్తుల నిర్మాణాలు
- అనుమతులు ఒక రకం నిర్మాణాలు మరో రకం
- పాత భవనాలపై అనుమతులు లేకుండానే నిర్మాణాలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ప్రభుత్వం నూతన అపార్ట్‌మెంట్‌లు, భవనాల నిర్మాణాల అనుతుల విషయంలో నిబంధనలు పెట్టినప్పటికీ అధికారలు అలసత్వంతో ఇష్టారాజ్యంగా భవనాలు, అపార్ట్‌మెంట్ల నిర్మణాలు, ఇంటి అనుమతులు తీసుకోని అసుపత్రులు, వాణిజ్య సముదాయాలు తదితర అక్రమనిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. సెట్ బ్యాక్ లేకుండా నిర్మణాలతో పాటు, పాత భవనాలు కొనుగోలు చేసి వాటి పైనే ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం, అపార్ట్‌మెంట్లు అనుమతులు రాక ముందే పనులు ప్రారంభించడం, ఒక వేళ అనుమతులు వచ్చినా నిబంధనలకు విరుద్దంగా నిర్మణాలు చేపట్టడం జగిత్యాల జిల్లాలో దళారుల ప్రమేయం ఎక్కువగా ఉండడంతో అమ్యామ్యలకు అశపడుతూ సంబంధిత అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

2లో...




2 లో..

## ఆర్టీసీ బస్సుల్లో అదనపు చార్జీల బాదుడు

### ప్రయాణికుల ఆగ్రహం.. సజ్జనార్ సారు.. ఇది ధర్మమా...?

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దీపావళి పండుగ పుణ్యమా అని, పట్టణాలలో ఇతర సుదూర ప్రాంతాలలో ఉన్నవారు తమ సొంత ఊళ్లకు, పండుగ నోములకు, సొంత గ్రామాలకు చేరుకున్నారు.



2 లో..

## నిర్మాణం పూర్తయిన.. నిరుపయోగంగా సులబ్ కాంప్లెక్స్

### ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు పట్టించుకోని పాలకులు, అధికారులు

చందుర్తి నవంబర్ 4 (ప్రభాతవార్త) మండల ప్రజలకు అందుబాటులో ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018 సంవత్సరంలో చందుర్తి బస్టాండ్ ప్రాంతంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టగా ఏడు సంవత్సరాల నుండి పనులు నామమాత్రంగా చేపట్టడంతో ఎట్టకేలకు నిర్మాణపు పనులు పూర్తయ్యాయి. అయినప్పటికీ సులబ్ కాంప్లెక్స్ లో అందుబాటులోకి తీసుకురాకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..



## మద్దతు ధరపై పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా కలెక్టర్ పర్యటన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

# మద్ధతు ధరపై పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు





మొదటి పేజి తరువాయి...

సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విస్తృతంగా పర్యటించారు. ధర్మారం మండలం దొంగతుర్తి, ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్, మల్లాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసి అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జి అధికారులు రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్ధతు ధరపై వేగవంతంగా కొనుగోలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జిలు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# నిర్మాణం పూర్తయిన..నిరుపయోగంగా సులబ్ కాంప్లెక్స్

మొదటి పేజి తరువాయి...



అప్పటి వేములవాడ శాసనసభ్యులు చేన్నమనేని రమేష్ బాబు ఎస్డిఎఫ్ నిధులు ఐదు లక్షలు,సిడిపి నిధులు 3 లక్షలు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించారు, దీంతో మండల కేంద్రానికి చెందిన తిరుపతిరావు, మార్త గంగాధర్ నిర్మాణ పనులను చేపట్టారు, పనుల పురోగతిని బట్టి బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు పనులు చేయడంలో నిర్లక్ష్యం చేశారు. అధికారుల ఒత్తిడితో గుత్తేదారులు అప్పులు చేసే పనులు చేసినప్పటికీ బిల్లులు రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సులబ్ కాంప్లెక్స్ నిర్మాణంలో జాప్యం జరగడంతో జిల్లా కలెక్టర్ మాజీ చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ ను పనులు చేయాలని ఆదేశించారు, దీంతో అప్పటి సర్పంచ్ ప్రేమలత సులబ్ కాంప్లెక్స్ లో మిగిలిపోయిన ప్లంబర్, ఎలక్ట్రిషన్, టైల్స్ తదితర పనులను పూర్తి చేశారు, అయినప్పటికీ సులబ్ కాంప్లెక్స్ ను అందుబాటులోకి తీసుకురావడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారు. చేసిన పనులకు పూర్తిగా బిల్లులు రాకపోవడంతో ముగ్గురు గుత్తేదారులు మారారు. సులబ్ కాంప్లెక్స్ ప్రారంభించకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, మహిళలు మల విసర్జన కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సులబ్ కాంప్లెక్స్ ను వినియోగం లోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు. నిర్మాణ పనులకు రికార్డు చేసాం.. పంచాయతి రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు చందుర్తి మండల కేంద్రంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు రికార్డులు చేశామని ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. నిర్మాణపు పనుల్లో జాప్యం జరిగింది వాస్తవమేనన్నారు, ప్రస్తుతం సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాని తెలిపారు.

# రోడ్ల పైనే అక్రమ నిర్మాణాలు

మొదటి పేజి తరువాయి...

జగిత్యాల జిల్లాలో జగిత్యాల, మెట్‌పల్లి, కొరుట్ల, ధర్మపురి, రాయికల్ 5 మున్సిపాల్టిలు ఉన్నాయి. కాగా జిల్లాలో 20 మండలాలు ఉండగా ప్రతి గ్రామంలో నూతన నిర్మాణాలు చేపడుతూ ఉంటారు. నూతనంగా జిల్లా ఏర్పాటు అయినప్పటి నుండి అన్ని రంగాలలో జగిత్యాల జిల్లా అభివృద్ధి చెందుతుంది. జగిత్యాల జిల్లాలో నీటి వసతి ఎక్కువగా ఉండడంచేత వ్యవసాయం రంగం ఎంతగానో అభివృద్ధిచెందుతుంది. అంతేకాకుండా ఈ ప్రాంతం నుండి గల్ఫ్, ఈతర, తదితర విదేశాలకు ఎక్కువగా వెల్లుతుంటారు. అనేక మంది ఉద్యోగ రిత్య అమెరిక, లండన్, సింగాపూర్, అస్ట్రేలియా, తదితర దేశాలకు వెల్లి అదిక వేతనాలు ఉండంతో వారి సోంత జిల్లాలో వ్యవసాయ భూములు కొనుగోలు, నూతన భవణాలు నిర్మాణాలు చేపట్టబంతో పాటు అపార్ట్ మెంట్లు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధిలో కొంత ముందంజలో ఉన్నదని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో జగిత్యాల,కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్, ప్రాంతాలలో అపార్ట్‌మెంట్లు, నూతన భవణాలు నిర్మానాలు ఎక్కువ మొత్తంలో చేపడుతున్నారు. అంతే కాకుండా ధర్మపురి, రాయికల్ ప్రాంతాలలో నూతన భవణాలు నిర్మానాలు ఎక్కువగానే చేపడుతున్నారు.జిల్లాలో అపార్ట్‌మెంట్ల నిర్మాలు ఎక్కువగానే చేపడుతుండగా అందులో కోన్ని అపార్ట్ మెంట్లు అనుమతులకై వరంగల్, హైద్రాబాద్‌లలో ధరఖాస్తులు చేసి అనుమతులు రాక ముందే నిర్మాణ పనులు ప్రారంబిస్తున్నారు. అంతే కాకుండా కోన్ని ప్రాంతాలలో అపార్ట్ మెంట్ల, భవణాలు అనుమతులు పోంది ఆ అనుమతి పత్రాలలో ఒక రకంగా అనుమతులు ఉంటే, వీరు చేపట్టే నిర్మానాలు మరో రంకంగా ఉంటున్నాయి. ఫిర్యాదులు చేసినప్పటికి అధికారలు ఏలాంటి చర్యలు తీసుకుంటలేరని పలువురు అరోపిస్తున్నారు. అంతే కాకుండా షేట్ బ్యాంక్ వెల్లకుండానే నిర్మణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకున్నా కమర్షిల్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. నూతన నిర్మాణాలుచేపడితే సేట్ బ్యాక్ వేల్లాల్సి వస్తుందని జిల్లాలో కొన్ని ప్రాంతాలలో పాత గోడలు కూల్చకుండానే లోపలి సైడ్ అ పాత గోడ పక్కనే కొత్త గా భవణా నిర్మణాలు అనేక ప్రాంతాలలో చేపడుతున్నట్లు సమాచారం. అంతే కాకుండా పాథ భవణాలు కోనుగోలు చేస్తున్నారు వాటి గోడలు తీసి వేసి ఎలంటి అనుమతులు లేకుండానే పాత భనణం పైననే మూడు , నాలుగు, ఐదు అంతస్తుల తో పాటు దాని పై పెంటౌజ్ నిర్మాణాలు చేపడుతున్నట్లు సమాచారం. కాని అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అంతేకుండా జగిత్యాలలోని కృష్ణనగర్, అరవింద్‌నగర్, విద్యానగర్, అశోక్ నగర్, బైపాస్ రోడ్డు, సాయి బాబాగుడి ప్రాంతం, టవర్‌సర్కిల్, పురాణిపేట్, కిలాగడ్డ,కొత్తభస్టాండ్, గణేష్‌నగర్, దరూర్ క్యాంప్, జంబిగద్దే తదితర ప్రాంతాలతో పాటు, మెట్‌పల్లి, కోరుట్ల, ధర్మపురి, రాయికల్ ప్రాంతాలలో భవణ, అపార్ట్‌మెంట్ నిర్మానాలు నిబందనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నట్లు పలువురు అరోపిస్తున్నారు. అంతే కాకుండా ఇంటి నిర్మాణాలు అనుమతులు తీసుకోని అసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, షాపులు నిర్మాణలు చేపట్టి ఎక్కువ దరలకు అద్దేలకు ఇబ్బడం తో మున్సిపాల్టిలు అర్థింగా నష్ట పోతున్నాయి. ఈ నిర్మానాల విశయమై ఎవరైన ఫిర్యాదులు చేస్తే అధికారులు పైరేవి లేని భవణాలను సామాన్యులవి కూల్చి, నాయకులవి, పైరెవి ఉన్న భవణాలను కూల్చడం లేదని ముడుపులు మట్ట చెప్పడంతోనే వాటి ముట్టుకోవడం లేదని అనేక మంది అరోపిస్తున్నారు. ఇట్టి నిర్మణాలను ధళారులు, అయా వార్డుల కొందరు కౌన్సిలర్స్ ప్రమేయంతోనే ఈ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాట్లు పలువురు అరోపిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో అధికారులు వెల్లి విచారణ చేపట్టగా అనేక ఒత్తిడి వస్తున్నాయని సంభందిత అధికారులు భాహటంగానే చేప్పుతున్నారు. దీంతో సేట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్నా నిర్మానాలతో రోడ్ల ఇరుకుగా ఉండి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో భవణనిర్మానాలు అనుమతులు రెండు అంతస్తులని తీసుకోని నాలుగు అంతస్తు నిర్మాణాలు చేపట్టడంతో మున్సిపల్ అదాయానికి ఎంతగానో గండి పడుతుంది. ఈ అక్రమ నిర్మణాలు చేపడుతున్నభవనాల యజమానులు దళారుల అధ్వర్యంలో అధికారులకు డబ్బులు ముట్టచెప్పడంతోనే సెట్ బ్యాక్ లెకుండా, అనుమతులు లేని భవనాలు నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందించి సెట్ బ్యాక్ , అనుమతులు లెకుండా, పాత భవణాలు పైన కొత్తగా నిర్మాణలు జరుగకుండా,ఇంటి నిర్మాణాల అనుమతిలపై వాణిజ్య వ్యాపారాలు నిర్వహించకుండా కట్టటి చేయాలని, అపార్ట్‌మెంట్లు, భవణ నిర్మణాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, వరంగల్, హైద్రాబాద్‌లలో సంభంది అధికారుల అనుమతులు లెకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై చట్టపరమై చర్యలు తీసుకోని, ప్రభుత్వ నిబందనల ప్రకారం నిర్మాణాలు చేపట్టే విదంగా సభందిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల గొంతు తడిపే అద్భుత స్కీం అమృత్

మొదటి పేజి తరువాయి...

అమృత్ 1 కింద దేశవ్యాప్తంగా రూ.50 వేల కోట్లను ఖర్చు చేసి నూతనంగా 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్లు అందించడంతోపాటు 1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్లు ఇచ్చామని వెల్లడించారు.మున్సిపాలిటీలు, నగరాల్లో నీటీ కోసం అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చబోతున్నామన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి అమృత్ 1,2 కింద రూ.6876 కోట్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు.కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి ఒక్కరికీ 24 గంటలపాటు తాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని, కేంద్రం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల కంటే అభివృద్ధి ముఖ్యం, ఎన్నికల వరకే రాజకీయాలు, పగలు, పంతాలకు పోతే అభివృద్ధి చేయలేమన్నారు.అభివృద్ధిలో కరీంనగర్‌ను ఆదర్శంగా నిలుపుదాం అని పిలుపునిచ్చారు.అతి త్వరలో కొండగట్టు, వేములవాడ ఇల్లందకుంట ఆలయాలను టెంపుల్ సర్క్యూట్ పరిధిలోకి తీసుకొచ్చి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సోమవారం రోజున కరీంనగర్ సిరిసిల్ల బైపాస్ రోడ్డు సమీపంలోని ప్రజారోగ్య శాఖ కార్యాలయంల వద్ద విలీన గ్రామాల కోసం అమృత్ 2 స్కీం కింద ఫిల్టర్ బెడ్ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ఈ రోజు అమృత్ ఈ పథకాన్ని ప్రారంభిచుకోబోతుండటం ఆనందంగా ఉందన్నారు. ఈ అమృత్ 2 కింద 145 కోట్ల రూపాయాలు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కేంద్ర ప్రభుత్వ వాటా కింద 56 కోట్ల 46 లక్షలను కేటాయిస్తున్నాం. రాష్ట్ర వాటా కింద 75 కోట్ల 74 లక్షల రూపాలయు, నగర పాలక సంస్థ వాటా కింద 13 కోట్ల 30 లక్షలు సమకూర్చుకోవాల్సి ఉందని అన్నారు.

# ఆర్టిసీ బస్సుల్లో అదనపు చార్జీల భాదుడు

మొదటి పేజి తరువాయి...

రెండు, మూడు రోజులు గ్రామాలలో గడిపి, తిరుగూ ప్రయాణంలో గ్రామాల నుండి రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు శనివారం సాయంత్రం నుండి, ఎక్కడెక్కడి నుండి ప్రయాణికులు ఇండ్ల నుండి బయలుదేరడంతో, ఆర్టీసీ బస్సు ప్రయాణ ప్రాంగణాలు ఎక్కడ చూసిన కరీంనగర్ జిల్లాలో ప్రయాణికులతో కిటకిటలాడిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఆధార్‌కార్డు ద్వారా ఉచిత ప్రయాణం కల్పించడంతో, ఈసారి దీపావళి రద్దీ అంత ఇంత కాదు. కింద, మీద పడుతూ ప్రయాణికులు వారి వారి గమ్యస్థానాలు చేరుకున్నారు. దీన్ని అదునుగా తీసుకున్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అంత బాగానే ఉంది కానీ, ప్రయాణికుల నుండి సూపర్ లక్సరీ, డీలక్స్, ఇతర పై చిలుకు బస్సుల్లో అదనపు చార్జీలు వసూలు చేయడంపై కరీంనగర్ జిల్లాలో సర్వత్ర ప్రయాణికులు ఆర్టీసీ సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కరీంనగర్ పట్టణ వాస్తవ్యుడు పొన్నం ప్రభాకర్ కావడం.. రాష్ట్ర ఆర్టీసీకి ఎండి అనుభవం కల అధికారి సజ్జనార్ కావడం సంతోషమే అయినప్పటికి, కరీంనగర్ నుండి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హైద్రాబాద్‌కు వెళ్తే.. అర్టీసీ బస్సు టికెట్ సూపర్ లక్సరీలో 470 రూపాయలు వసూలు చేయడం, ఆర్టీసీ ఎండి సజ్జనార్ హైద్రాబాద్ నుండి అదే సూపర్ లక్సరీ బస్సులో కరీంనగర్‌కు వస్తే ఒరిజినల్ టికెట్ ధర 330రూపాయలు వసూలు చేయడం, గత మూడు రోజులుగా జరుగుతుండడంతో, ఆర్టీసీ ప్రయాణికులు సోమవారం అర్టీసీ డ్రైవర్లను, కండక్టర్‌లను అనేక బస్సులలో నిలదీసి అడిగారు. ఇది ఎక్కడి ధర్మం.. అంటూ వారు ప్రశ్నించారు. “ మా ఇంటి నుండి మీ ఇంటికి వస్తే.. ఎంత దూరమో..? మీ ఇంటి నుండి మా ఇంటికి వస్తే అంతే దూరం కాదా..? ” అలాంటప్పుడు కరీంనగర్ నుండి హైద్రాబాద్‌కు వెళ్తే 140 రూపాయలు అదనపు చార్జీ వసూలు చేయడం ఏమిటని, ఆర్టీసీని ప్రయాణికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. పండుగ పూట ఆర్టీసీ సంస్థ ప్రయాణికుల అవసరాలను బలహీనతగా గుర్తించి, స్పెషల్ బస్సుల పేరిట అదనపు చార్జీలు వసూలు చేయడం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ఆర్టీసీ ఎండి సజ్జనార్‌కు భావ్యం అవుతుందా..? అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. సాధారణ రోజుల్లో కరీంనగర్ నుండి హైద్రాబాద్ వెళ్లే సూపర్ లక్సరీ బస్సులో 330 రూపాయలు టికెట్ ధర పాసింజర్‌ల నుండి వసూలు చేస్తారని, అలాంటిది.. దీపావళి పండుగ పేరిట, కొత్తగా పెళ్లి చేసుకున్న అల్లుళ్లకు అత్తగారు కట్నం, కానుకలు చెల్లించినట్లుగా ఆర్టీసీకి ప్రయాణికులు అదనంగా 140 రూపాయలు చెల్లించడం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కట్నంగా స్వీకరిస్తున్నారా.. ? అంటూ ఆర్టీసీ ప్రయాణికులు సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. పండుగల పూట ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్ర రోడ్డు రవాణా స oస్థ రద్దీని తట్టుకోవడానికి అదనపు బస్సులు నడపాలే తప్ప.. అదనపు చార్జీలు వసూలు చేయడం సరికాదని, ఆర్టీసీ సంస్థ దీనిపై ఆత్మలోకనం చేసుకోవాలని బస్సులో కూర్చున్న ప్రయాణికులు నిలదీసి అడిగారు. సోమవారం ఉదయం కరీంనగర్ బస్టాండ్ నుండి హైద్రాబాద్‌కు బయలు దేరిన ఒక ప్రయాణికుడు పోయేటప్పుడు 470 రూపాయలు టికెట్ చెల్లించగా, అదే మరో సూపర్ లక్సరీ బస్సులో హైద్రాబాద్ నుండి కరీంనగర్‌కు 330 రూపాయలు బస్సు చార్జీ చెల్లించడం ప్రయాణికులను విస్మయానికి గురి చేసింది.



# బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**-గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ తనిఖీ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. సోమవారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, పరిసరాలు, వర్టికల్స్ అమలు తీరు, స్టేషన్‌లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సిడి ఫైల్స్‌లను తనిఖీ చేసి స్టేషన్‌లో పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు, సిబ్బందికి అంకిత భావంతో విధులను నిర్వర్తిం చాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని, విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. గ్రామాల్లో తరుచూ పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కల్గి ఉండాలని సూచించారు. గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివోల దగ్గర ఉండాలని ఏదైన సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియచేయాలన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100కు కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, అనుమానితులు, రౌడి షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ వాటిని కట్టడి చేయాలన్నారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి సీఐ శ్రీనివాస్, ఎస్సై శివకుమార్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

---

## ఎంసిఎ ఆసుపత్రిలో నవజాత శిశువులు తారుమారు

**-ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం**
**-ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితులు**
**-విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఆర్ఎంవో హామీ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన నవజాత శిశువులు తారుమారయ్యాయి.దీంతో బంధువులు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీర్‌పూర్ మండలం మంగేలా గ్రామానికి చెందిన ప్రసన్న పురిటి నొప్పులతో ఎంసిహెచ్‌లో చేరింది.సోమవారం ప్రసన్నతో పాటు మరో మహిళలకు డాక్టర్లు డెలివరీ చేశారు.తర్వాత ఆసుపత్రి సిబ్బంది శిశువుల చేతికి ఉన్న ట్యాగ్స్ చూసుకోకుండా ఒకరి బేబిని మరొకరికి ఇచ్చారు.వెంటనే జరిగిన పొరపాటున గుర్తించి ఎవరి పిల్లలను వారికి అప్పగించారు.ఈ ఘటనపై ప్రసన్న భర్త సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులను పిర్యాదు చేద్దామంటే ఆసుపత్రిలో ఉన్న నెంబర్లుకు కాల్‌చేస్తే స్పందించడం లేదంటూ మండిపడ్డారు.బేబి ఇచ్చే సమయంలో డ్రెస్ టవల్ మాది కాదు అని చెప్పన్నా మీ బేబియే అంటూ ఇచ్చారని ఆరోపించారు.ఈ ఘటనపై ఆర్ఎంవో నవీన్‌ను వివరణ కోరగా శిశువులు తారుమారు అయిన మాట వాస్తవమేనన్నారు.పిల్లల చేతికి ఉన్న ట్యాగ్ చూసుకోకుండా సిబ్బంది బంధువులకు



అప్పగించారని తెలిపారు.ఈ ఘటనను సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

---

# రైస్ మిల్లర్ల బకాయిలు రాబట్టడంలో బీఆర్ఎస్ విఫలం

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ పార్టీకి చెందిన కొంత మంది నాయకులు రైస్ మిల్లర్లతో కుమ్మకై ఆరుగాలం కష్టపడి పండించిన రైతులను అనేక రకాలుగా ఇబ్బందులు గురిచేసి నేడు బీఆర్ఎస్ నాయకులు ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ విమర్శించారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి గంభీరావుపేట మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వ ఏలుబడిలో రైస్ మిల్లర్ల నుండి బకాయిలు రాబట్టక దుర్మార్గపు పాలనకు ప్రజలు చమరగీతం పాడి కాంగ్రెస్ ప్రజా పాలనకు నాంది పలికారన్నారు. రైతులు ఎక్కడ ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించినప్పటికి కొంత మంది బీఆర్ఎస్ నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ పార్టీపై బుదరజల్లే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ రైస్ మిల్లర్లకు మాయమాటలు చెపుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, మోసపూరిత ఆలోచన విధానంలో కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పాత్ర కూడా ఉందని ఆరోపించారు. రైస్ మిల్లర్ల బకాయిలు వారి ప్రభుత్వ పాపం కాదాని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ఇకముందు చౌకబారు విధానాన్ని మానుకోవాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ రాజనర్సు, లింగం, ప్రభాకర్, గంగరాజు, అజాం, విఠల్, సోషల్ మీడియా కన్వీనర్ గౌరి శంకర్‌లతో పాటు వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

---

## ఉష్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన కేజీబీవీ విద్యార్థిని

**-రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు పథకం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మహబూబాబాద్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి ఉష్ పోటీలలో గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రథమ సంవత్సర విద్యార్థిని సోని జాతీయ స్థాయి ఉష్ పోటీలకు ఎంపికయింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీలలో సోని బంగారు పథకాన్ని సాధించగా అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చేత బంగారు పథకాన్ని అందుకున్నారు. అదేవిధంగా 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని దీపిక, 8వ తరగతి చదువుతున్న మౌనికలు ఈ పోటీలలో పాల్గొని కాంస్య పథకాలను సాధించినట్లు పాఠశాల ప్రత్యేకాధికారి వసంత తెలిపారు. జాతీయ స్థాయి ఉష్ పోటీలకు ఎంపికయిన పాఠశాలకు చెందిన విద్యార్థిని సోని మరియు కాంస్య పథకాలను సాధించిన విద్యార్థినిలను పాఠశాల ఉపాధ్యాయ బృందం సోమవారం అభినందించారు. మునుముందు మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాధ, అపర్ణ, శశిరాభాను, రజిత, జలజ, లక్ష్మి, భవాని, మమత, రోజ, వినోద, సంపూర్ణ, వీణ, పీఈటీ స్వప్న, ఎస్ఎం తిరుమల, కంప్యూటర్ నిర్వహకులు సరితలతో పాటు పలువురు విద్యార్థినిలు పాల్గొన్నారు.



---

# నేరాలు-దారుణాలు

## ఉమ్మడి మేడిపల్లి మండలంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

భీమారం,ప్రభాతవార్త :




ఉమ్మడి మేడపల్లి మండల కేంద్రంలో నేషనల్ హైవే ఎన్‌హెచ్ 63 పిఎస్ఆర్ గార్డెన్ సమీపంలో జగిత్యాల ఉప్పరపేటకు చెందిన సయ్యద్ యూసఫ్ అను వ్యక్తి గంజాయి తరలిస్తుండగా పట్టుకొని అరెస్టు చేసినట్లు డిఎస్పీ ఉమామహేశ్వర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. మేడిపల్లి,భీమారం మండలాలలోని గంజాయి తాగే వ్యక్తులకు అమ్ముదామని సోమవారం రోజున అతడి స్కూటీ సీట్ కింద డిక్కిలో వేసుకొని వస్తున్నాడని పక్కా సమాచారంతో ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ ఉమామహేశ్వరరావు మెట్‌పల్లి పర్యవేక్షణలో సిఐ సురేష్‌బాబు,కోరుట్ల ఆధ్వర్యంలో మేడిపల్లి ఎస్సై జి.శ్యాంరాజ్,సిబ్బంది అనిల్‌కుమార్, చంద్రశేఖర్,భగవాన్‌లు కలిసి మేడిపల్లి గ్రామ శివారులోని పిఎస్ఆర్ గార్డెన్ వద్ద నిందితుడి పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది.అతని వద్ద 165 గ్రాముల గంజాయి,ఒక స్కూటీ,ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.డిఎస్పీ మెట్‌పల్లి ఉమామహేశ్వర్‌రావు మాట్లాడుతూ యువత ఎవరు మత్తు పదార్థాలకు బానిస కావదని,భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు.గంజాయి అమ్మిన కొన్నా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిందితున్ని పట్టుకున్న ఎస్సై,సిబ్బంది,మెట్‌పల్లి డిఎస్పీని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

**-పరిస్థితి విషమం**

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లి చౌరస్తా వద్ద శనివారం రాత్రి రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే.ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న మేడిపల్లుల మనీష్ అనే యువకుడు తలకి తీవ్రంగా గాయం అవడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.యువకుని పరిస్థితి విషమంగా మారడంతో కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు.ఈ ప్రమాదంపై మనీష్ బంధువులకు వాళ్ల అమ్మకి కొన్ని అనుమానాలు ఉన్నాయని టీఆర్‌నగర్‌కు చెందిన ఇద్దరూ వ్యక్తులు వేరే ద్విచక్ర వాహనంపై ఎదురుగా అడ్డురావడంతో ప్రమాదం జరిగిందని సంఘటన స్థలంలో స్థానికులు ఉన్న ఎవరు వారిని అడ్డుకోకపోవడం స్థానికులు పోలీసులకు తప్పుడు సమాచారం అందించారని మనీష్ అతని స్నేహితుడు తమకు తామే ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం వెనుకటైరు పట్టుతప్పి ప్రమాదం జరిగిందని అసత్యప్రచారం చేస్తున్నారని ఆ ప్రాంతంలో సిసి కెమెరాలు లేకపోవడంతో పోలీసులు సమాచార సేకరణలో స్థానికులు చెప్పిన దానిపై ఆధారపడ్డారని దీనిపై పోలీసులు దృష్టి సారించి విచారణ చేయాల్సిందిగా మనీష్ బంధువులు కోరుతున్నారు.

## రామాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పూరతన రామాలయాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం సాయంత్రం సందర్శించారు. పోలీస్‌స్టేషన్ తనిఖీ అనంతరం ఎస్పీ రామాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామ పురోహితులు రావర్ల పార్థసారధి శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను ఎస్పీకి అందచేశారు. ఆలయ విశిష్టతను ఎస్పీకి వివరించారు. ఎస్పీ వెంట డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సై శివకుమార్, ఎస్సై శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఆలయ నిర్వహకులు మల్లుగారి నర్సాగౌడ్‌లు పాల్గొన్నారు.



# అన్నదాతలకు ఇబ్బందులు కలిగిస్తే ఉద్యమిస్తాం

కోరుట్ల, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్ధానాలను ఇచ్చి గద్దెనెక్కి అన్న దాతలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను నెల రోజుల క్రితం ప్రారంభించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ధాన్యం గింజలు కూడా కొనుగోలు చేయ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అన్నదా తలకు అనేక కష్టాలు వచ్చాయన్నారు. రుణమాఫీ, రైతుబంద సక్రమంగా అందిం చకుండా మాయమాటలు చెబుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ కాలం వెళ్లదీస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఒక మాట, మంత్రులు మరోమాట చెపుతూ ప్రజలను మాటల గారడీలో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ను దేవుడు ఎరుగు కానీ, పండించిన పంటలను కొనుగోలు చేయకుండా రోజుల గడుపుతున్నారన్నారు. కొను గోలు కేంద్రాల్లో అన్నదాతలు వరి ధాన్యాన్ని పోసి నెల రోజుల గడుస్తున్న ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# గంజాయి విక్రేత అరెస్ట్

## 165గ్రాముల గంజాయి, ద్విచక్రవాహనం, మొబైల్ స్వాధీనం

మేడిపల్లి, ప్రభాతవార్త



జగిత్యాలకు చెందిన సయ్యద్ యూసఫ్ అనే గంజాయి విక్రేతను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ ఉమా మహేశ్వర్‌రావు తెలిపారు. మేడిపల్లి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం ఎస్సై శ్యామ్‌రాజ్‌కు వచ్చిన నమ్మదగిన సమాచారం ప్రకారం నిందితున్ని అరెస్ట చేశామన్నారు. నిందితుడు సయ్యద్ యూసఫ్ జగిత్యాల పట్టణంలో పదవ తరగతి వరకు చదువుకొని ఆ తర్వాత చదువు మానేసి తండ్రికి బిజినెస్‌లో హెల్ప్ చేస్తూ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో గల్లీలో ఉన్న కుర్రాళ్ల వల్ల గంజాయి అలవాటు చేసుకొని, అప్పుడప్పుడు జగిత్యాలలోని తన ఇంటికి వచ్చి పోతూ జగిత్యాల స్నేహితులతో సైతం గంజాయి తాగుతుండేవాడు. గత రెండు నెలల క్రితం గంజాయి కొనడానికి డబ్బులకు ఇబ్బంది అవుతున్న సమయంలో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్మితే లాభాలు వస్తాయని ఇతరుల ద్వారా తెలుసుకొని దాని తోటే తన అవసరాలు తీర్చుకుంటు మిగిలిన డబ్బులతో విలాసవంతంగా జీవించాలని నిర్ణయించుకున్నాడు. ఈ నిర్ణయం మేరకు తనకు ఇతరుల ద్వారా జగిత్యాల చెందిన ఫైసల్ అనే వ్యక్తి పరిచయం కాగా అట్టి వ్యక్తి రహస్యంగా గంజాయి అమ్ముతాడని తెలుసుకొని మరింత పరిచయం పెంచుకున్నాడు. గత కొన్ని రోజుల క్రితం తాను అట్టి వ్యక్తి వద్దకు వెళ్లి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి జగిత్యాల, మేడిపల్లి మండలంతో పాటూ చుట్టుపక్కల ప్రాంతాలలో యువతకు గంజాయి తాగే వ్యక్తులకు అట్టి గంజాయిని ఎక్కువ ధరకు అమ్ముతు లాభాలు పొందుతున్నాడు. ఇదే క్రమంలో ఒక రోజు క్రితం ఫైసల్ అనే వ్యక్తి వద్ద రూ. 2వేలకు సుమారు 165గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి మేడిపల్లి, భీమారం మండలాల్లో యువకులకు, గంజాయి తాగే వ్యక్తులకు అమ్ముదామని, సోమవారం ఉదయం 10.35లకు అతని స్కూటీ సీట్ కింద డిక్కీలో గంజాయిని వేసుకొని వస్తున్నాడన్నా పక్క సమాచారంతో జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు పర్యవేక్షణలో సీఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఎస్సై శ్యామ్‌రాజ్, సిబ్బంది అనిల్‌కుమార్, చంద్రశేఖర్, భగవాన్‌లు మేడిపల్లి శివారులోని పీఎస్ఆర్ గార్డెన్ వద్ద నిందితుడు సయ్యద్ యూసఫ్‌ను ఆపి తనిఖీ చేయగా ఆయన వద్ద నుండి 165గ్రాముల గంజాయి, స్కూటీ, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గంజాయి విక్రేతను పట్టుకోవడంతో ఛాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై శ్యామ్‌రాజ్, సిబ్బందిని ఎస్పీ, డీఎస్పీలు అభినందించారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్ట్‌లా

కోరుట్ల, ప్రభాతవార్త



గ్రామాల్లోని సర్పంచ్‌లు పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు అడిగితే రేవంత్ సర్కార్ అరెస్ట్‌లు చేయడం అక్రమమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, సర్పంచ్‌ల సంఘ జిల్లా మాజీ అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వా ్యప్తంగా సర్పంచ్‌లకు రావాల్సి న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయం ఆవరణలో సోమవారం నిరసన దీక్షకు సర్పంచ్‌లు వెళతారనే భయంలో ముందస్తు అరెస్ట్‌లు చేయడం అవివేకమన్నారు. సర్పంచ్‌ల న్యాయమైన పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తూ ఆర్థికంగా నష్టపోవాలని చూస్తున్న కా ంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. అరెస్టైన వారిలో మాజీ సర్పంచ్‌లు కేతిరెడ్డి భాస్కర్, పిడుగు సందయ్య, వనతడుపుల అంజయ్య, చెప్యాల నర్స య్య, దుంపల రాజనర్స య్య, నూతిపెల్లి గంగరాజుముత్తయ్య తదితరులున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని పలు ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని కోరుట్ల టౌన్ -1 ఏఈ తెలిపారు. పట్టణంలోని మాదాపూర్ కాలనీ, హాజీపుర కాలనీ, సాయిరాంపుర కాలనీ, సాయిబాబా ఆలయం ఏరియా, వెంకటసాయి కాలనీ, డి-40కెనాల్ ఏరియా, రహమత్ పురలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం నిలిపి వేయనున్నట్లు, వినియోగదారులకు సహకరించాలని కోరారు.

# ఎస్‌జెడబ్ల్యూ హెచ్‌ఆర్‌సీ అధ్యక్షునిగా సేనాపతిరాజు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



ఎస్‌జెడబ్ల్యూ హెచ్‌ఆర్‌సీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నన్నపనేని సేనాపతిరాజు నియామకమయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేసిన ఆయన మాట్లాడుతూ మానవ హక్కులను కాపాడుతానని, ప్రజలకు ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు వారధిగా ఉంటామని తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఇటీవల నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్‌గా నియామకమైన మినుపాల ప్రకాష్ రావు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను సోమవారం తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావుకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.




# వరి ధాన్యం కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని మైతాపూర్, రామోజీపేట్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిలా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుందని, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ఏఈఓను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, తహశీల్దార్ ఖయ్యూం, మార్కెట్ కమిటీ చైర్మెన్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీయం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు



మేడిపల్లి మండలాధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో బోడ మల్లయ్య, బోడ గంగమణి, పొట్టవత్తిని పల్లవి, నారెల్లి సుప్రియ, సీయం సహాయనిధి చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి ముఖ ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మం త్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులకు లబ్దిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు మాదం వినోద్‌యాదవ్, కార్యదర్శి పుప్పాల శ్రీధర్, భూమారెడ్డి, మజీద్, తిరుపతిరెడ్డి, ప్రణయ్‌రెడ్డి, సాంబేటి రాజు, చిట్యాల శ్రీను, భూమన్న, అంజిరెడ్డి, సిద్దయ్య, సూర్యం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థుల ధర్నా

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని తా ండ్రియాల- గంబీర్‌పూర్ గ్రామాలకు చెందిన 50మందికి పైగా విద్యార్థులు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని కోరుతూ ధర్నా చేపట్టారు. కోరుట్ల నుండి ప్రత్యేకమైన బస్సు ఉండేదని, దసరా సెలవుల నుండి ఆ బస్సు ను రద్దు చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడి 4గంటలకు స్కూల్ అయిపోతే సాయంత్రం 7గంటల వరకు చీకట్లో ఆయన బస్సు కోసం ఇక్కడే నిరీక్షిస్తున్నామని అప్పటికీ బస్సు కూడా నిండిపోవడంతో విద్యార్థులకు ఇబ్బంది జరుగుతుందన్నారు. గతంలో ఏదైతే మాకు బస్సు ఉందో అంది ఎలా విధిగా కొనసాగించాలని రోడ్డుపైన బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని కోరుట్ల ఆర్టీసీ డీయంతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు.

# రైతు రుణమాఫీ కాలేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి రైతుల వినతి

**- రుణమాఫీ అయ్యేలా చర్యలు చేపట్టాలి**

**- రాష్ట్ర వ్యవసాయ కమీషనర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రుణమాఫీ జరుగని రైతులకు రుణమాఫీ అయ్యేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ కమీషనర్‌కు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సోమవారం లేఖ రాశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను రుణ విముక్తులను చేయాలనే సంకల్పంతో రెండు లక్షల వరకు పంట రుణమాఫీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో అర్హులైన రైతులకు సైతం రుణమాఫీ కావడం లేదని రైతులు ఆందోళన చెందిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని,అర్హులైనప్పటికీ రుణమాఫీ జరుగని రైతుల కోసం ప్రత్యేకంగా జాబితా రూపొందించి,ఆయా బ్యాంకుల పరిధిలోని రైతులకు రుణమాఫీ చేసే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందేనని అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్,కోరుట్ల,కోరుట్ల మండలం పైడిమడుగు మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలోని కెనరా బ్యాంకులో పంట రుణాలు పొందిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జరగలేదని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు.ప్రతి సంవత్సరం పంట రుణాలు రెన్యూవల్ చేసుకుంటున్నప్పటికీ పంట రుణాలు మాఫీ కాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ముఖ్యమంత్రికి రాసిన లేఖలో వివరించారు.బ్యాంకు అధికారుల తప్పిదంతో అర్హులైన రైతులు పంట రుణాలు మాఫీ పొందలేకపోయారని,పంట రుణమాఫీ పోర్టల్లో పరిశీలించగా అర్హులైన రైతుల జాబితాను బ్యాంకు అధికారులు పంపలేదని తెలిసిందన్నారు. మొగిలిపేటలోని కెనరా బ్యాంకు పరిధిలోని



రైతులు పంట రుణాలకు అర్హులని బ్యాంకు మేనేజర్ సైతం ధృవీకరించిన విషయాన్ని పరిగణలోకి తీసుకుంటూ విచారణ చేపట్టి, అర్హులైన రైతులకు పంట రుణాలు మాఫీ జరిగే విధంగా తగు ఆదేశాలు జారీ చేయడంతోపాటు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ కమీషనర్‌కు లేఖలో సూచించారు.అంతే కాకుండా ఎమ్మెల్సీ సంబంధిత లేఖ కాపీని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కూడా అందజేశారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన మాజీ సర్పంచులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం పలు గ్రామాల పంచాయతీలలో తాము చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని తమ సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశామని బిల్లులు మంజూరు కాకపోతే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని పదవి నుండి దిగిపోయి నెలలు గడుస్తున్న ఇంత వరకు బిల్లులు చెల్లించలేదని మాజీ సర్పంచులు సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ సత్య ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు.తమ బిల్లులు మంజూరైన తరువాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు.

## ముందస్తుగా మాజీ సర్పంచుల అరెస్టులు

వెల్గటూర్,ప్రభాతవార్త :



పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి గుడి దగ్గర నిర్వహించే ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఉమ్మడి మండల వ్యాప్తంగా సుమారు రూ.2 కోట్లపైచిలుకు పెండింగ్ బిల్లులు రావాలని,అప్పులు చేసి పనులు పూర్తి చేసి బిల్లులు రాక మనోవేదనకు గురి అవుతున్నామని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చల్లూరి రూపారాణి–రాంచెందర్,గాగిరెడ్డి లింగమ్మ–రాజేశ్వర్‌రెడ్డి,బాలసాని రవి,కొప్పుల విద్యాసాగర్,బోడకుంటి రమేష్,మెరుగు కొమురయ్యలను అరెస్టు చేసినట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండలం నాగారం గ్రామానికి చెందిన రూపు ఆదిమల్లయ్యకు చెందిన గేదె సోమవారం విద్యుత్ షాక్‌కు గురై మరణించింది.మరణించిన గేదె విలువ సుమారు రూ.65 వేలు వరకు ఉంటుందని ఆది మల్లయ్య తెలిపారు.ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.

## జిల్లా ఎస్పీని కలిసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సీనియర్ న్యాయవాది చీటి రామకృష్ణ రావు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పిపి రామకృష్ణరావు,ఎస్పీ అశోక్‌కుమార్‌కు మొక్కను అందించగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎండపల్లి మండలం నుండి వాలీబాల్ క్రీడల్లో ఎంపికైన సబ్బ గీతిక

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో 68వ,జాతీయ వాలీబాల్ ఎస్‌జిఎఫ్ అండర్ 17 నేషనల్ వాలీబాల్ క్రీడల్లో ఎంపికైన సబ్బ గీతిక,ఉత్తరప్రదేశ్‌లోని రాయబేరిలో జరుగు జాతీయ వాలీబాల్ క్రీడలకు వెళ్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లా వాలీబాల్ జనరల్ సెక్రెటరీ మారపల్లి శ్రీనివాస్‌రెడ్డి,మారపెల్లి శ్రీధర్‌రెడ్డి,గడ్డం నందిరెడ్డి,మాజీసర్పంచ్ అందుర్తి గంగాధర్,బూరగడల శ్రీనివాస్,కనుకుంట్ల వెంకటరెడ్డి,పులి కిరణ్,బొల్లి మల్లేశం,ఎండి ఇబ్రహీం,తుమ్మల వెంకట,రమణారెడ్డి,రామగిరి భద్రయ్య,సిలువేరి రవి,నస్పూరి మల్లేష్,బుసనవేని ప్రమోద్,బూడరగడల రవి,బోడేడ్ల శంకరయ్య,డీకొండ నారాయణ,మంతెన సురేష్,పిఈటి కొమురయ్య,జాతీయ క్రీడల్లో ప్రతిభ కనబరిచాలని హర్షం వ్యక్తం చేశారు.సబ్బ గీతిక తండ్రి సబ్బ సంతోష్ జాతీయ క్రీడల్లో ఎంపికైనందున జగిత్యాల జిల్లా వాలీబాల్ జనరల్ సెక్రెటరీ మరపెల్లి కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీభక్త మార్కండేయ దేవాలయంలో అన్న ప్రసాదం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని శ్రీభక్త మార్కాండేయ దేవాలయంలో శ్రీగాయత్రి దుర్గాదేవి అమ్మవారి యొక్క ఒడిబియ్యం అన్న ప్రసాదం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌ఫర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీలలో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు



విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించడానికి హైదరాబాద్ బయలుదేరిన గొల్లపల్లి మండల మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు.తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సుర్వియాదయ్య గౌడ్ పిలుపు మేరకు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందించడానికి వెళ్తున్న గొల్లపల్లి మండల మాజీ సర్పంచులను గొల్లపల్లి మండల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ అభివృద్ధి పనులు అప్పులు తీసుకొచ్చి చేశామని,పదవి కాలం అయిపోయి సంవత్సరం దగ్గర పడుతున్న ఇప్పటి వరకు బిల్లులు చెల్లించలేదని మా పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతిపత్రం ఇచ్చి కష్టాలు చెప్పుకునే హక్కు తెలంగాణ రాష్ట్రంలో లేదా అని అన్నారు.పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే సర్పంచ్ల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు రాపల్లి నల్లశ్యాం,బొంకూర్ కందుకూరు సత్తయ్య,రాఘవపట్నం రాగం శంకరయ్య,బిబిరాజ్‌పల్లి పెంచాల వసంత,తిరుపతి,గంగదేవి పల్లి బాల్సాని రాజ్‌కుమార్‌లు ఉన్నారు.

## కబడ్డీ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాలలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్ 19 జూనియర్ కబడ్డీ పోటీలు జిల్లాస్థాయిలో నిర్వహించగా ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గొల్లపల్లి ఆదర్శ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఎ.వర్షిత, విద్యార్థిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి రవి,ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు ఆటల పోటీలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్ని రంగాల్లో విద్యార్థులు ముందుండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.అలాగే మరింత మంది విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే తమ లక్షణం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ తిరుపతి,పిడి రజిత,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి ప్రభుత్వ విప్ పరామర్శ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గొల్లపల్లి మండల బొంకూర్ గ్రామానికి చెందిన మేడిచెల్మల మనీష్‌ను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదివారం రాత్రి పరామర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్లను మనీష్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించి తొందరగా కోలుకునేలా చికిత్స అందించాలని డాక్టర్లను సూచించారు.

# ధాన్యం తూకంలో తేడా వస్తే సహించేది లేదు

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ధాన్యం తూకంలో తేడా వస్తే సహించేది లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. మండలంలోని నారాయణ రావుపల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లి గ్రామాల్లో ఐకెపి, సింగల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు తూకంలో కటింగ్ పేరిట రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రతి గింజ రైతుల నుంచి కొనుగోలు చేసి, వారికి లాభం చేకూర్చాలని ఎమ్మెల్యే సూచించారు. రైస్ మిల్లులు ఇష్టారాజ్యం పెత్తనం చెల్లదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, కల్లెపల్లి జానీ, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులున్నారు.

## బిజెపిలో వంద మంది సాధారణ సభ్యులను చేర్పించిన వారు క్రియాశీల సభ్యులుగా ఎంపిక

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపిలో వంద మంది సాధారణ సభ్యులను చేర్పించిన వారు క్రియాశీల సభ్యులుగా ఎంపికవుతారని బిజెపి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి క్యాతం వెంకట రమణ అన్నారు. బిజెపి సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రాథమిక సభ్యత్వం పూర్తి చేసి, క్రియాశీల సభ్యుల నియామకం కోసం సమాయత్తం అవుతున్నారు. ఇందులో భాగంగా మండల పార్టీ అధ్యక్షులతో గోదావరిఖని ప్రైవేట్ హోటల్‌లో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సమావేశానికి బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అధ్యక్షత వహించగా, జిల్లా బిజెపి ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి క్యాతం వెంకట రమణ, రామగుండం నియోజక వర్గ సహయోజక్ గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి పార్టీ సంస్థ గత ఎన్నికల విధానాలపై తెలిపారు. పోలింగ్ బూత్‌లో కనీసం 50 మంది సభ్యులు పార్టీలో సభ్యులై ఉండాలని తెలిపారు. పోలింగ్ బూత్ ఎన్నికల అనంతరం క్రియాశీల సభ్యులతో మండల పార్టీని ఎన్నుకోవడం జరుగుతుందని, తదనంతరం జిల్లా పార్టీ కమిటీని తెలిపారు. సమావేశంలో 100



మంది సభ్యులను చేర్పించి క్రియాశీల సభ్యత్వం కోసం గుండెబోయిన భూమయ్య, గోపగాని నవీన్ గౌడ్ దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరు రమేష్, బాణాల స్వామి, సంతోష్ తదితరులున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

**- డిఎస్పీ ఉమామహేశ్వరరావు**

మెట్‌పల్లి, ప్రభాతవార్త, నవంబర్ 04:



ప్రజలు అశాంఘిక కార్య కలాపాలకు దూరంగా ఉండాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెటుపల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మెటుపల్లి పట్టణ శివారులో అర్బన్ కాలనీ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశానుసారం జగిత్యాల జిల్లా కు చెందిన పోలీస్ కళాబృందంచే సోమవారం కార్యక్రనమ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం వారు ప్రజలకు సైబర్ నేరాల గురించి , గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించి, అవి వాడినట్లయితే ఎలాంటి నష్టాలు జరుగుతాయో పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై చిరంజీవి పాల్గొని .. సైబర్ నేరాల గురించి , గ్రామాలలో మూఢనమ్మకాల గురించి ప్రజలకు వివరించారు.

## పాత రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ గని పాత రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలని ఎఐటియుసి 11వ గని సహాయ కార్యదర్శి గొడిశల నరేష్ డిమాండ్ చేశారు. 11వ గనిలో పని చేస్తున్న కార్మికులు విధులకు హాజరు కావాలంటే గతంలో ఉన్న పాత రోడ్డును యాజమాన్యం పునరుద్ధరించినప్పటికీని ఈ రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల బురదమయంగా మారడంతోపాటు రోడ్డుపై వర్షం నీరు నిల్వ ఉండటం మూలంగా 11వ గనికి వెళ్లే కార్మికులు తమ వాహనాలతో జారిపడి, గాయాల పాలవుతున్నారని, వెంటనే యాజమాన్యం స్పందించి రోడ్డును బిటి రోడ్డుగా మార్చి బాగు చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి పల్లా సురేష్ తల్లిదండ్రులు పల్ల సరోజన సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులు పల్లా రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పల్లా మహేష్, పల్లా శ్రీనివాస్ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు సోమవారం పరామర్శించారు. వారి తల్లిదండ్రుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జడ్పి మాజీ వైస్ చైర్ పర్సన్ రేణుక రాజనర్సు, కదంబాపూర్ మాజీ సర్పంచ్ కోడం అజయ్, పడాల సతీష్, మహేందర్, జూపల్లి రాజేశ్వర రావు, ఫకీర్ యాదవ్, సంపత్ తదితరులున్నారు.

## హైదరాబాద్‌కు తరలి వెళ్లిన మీసేవ నిర్వహకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మీ సేవ సమస్యలు పరిష్కరించాలని కోరుత ఛలో హైదరాబాద్ మీసేవ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఆర్టీసీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి పెద్దపల్లి మండల మీసేవ సంఘం నిర్వహకులు హైదరాబాద్ సమావేశానికి సోమవారం ఉదయం తరలివెళ్లారు. రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి నగునూరి శ్రీనివాస్, పెద్దపల్లి మండలం అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, కన్నం తిరుపతి, నాగుల మల్లేశం, బంక భూమేష్, కుమ్మరి అజయ్, సురేష్, ఖదీర్, రామకృష్ణ, మోబిన్, యంసాని నవీన్, సొల్లూరి రాజేందర్, మహేందర్, రాజు, స్వామి, గన్నబోయిన సాగర్, సత్యనారాయణ తదితరులు హైదరాబాద్‌కు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త

## కుటుంబ సర్వే పకడ్బంధీగా నిర్వహించాలి

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎన్యూమరేటర్‌లు పకడ్బంధీగా నిర్వహించాలని ఇంచార్జి ఎంపీడీవో రామకృష్ణ పేర్కొన్నారు. మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే గురించి ఎన్యూమరేటర్‌లకు సోమవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్‌లను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ.. సర్వే భాగంగా ప్రతి ఇంటిని, కుటుంబాన్ని పరిగణలోకి తీసుకొని తప్పులు లేకుండా సర్వే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహాశీల్దార్, శ్రీనివాస్, ఎంపీవో మహేశ్వర్ రెడ్డి, ఎంఈవో చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట సహకార పరపతి సంఘం



ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ తక్కళ్ళ నరేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమశాతం 17 శాతం వచ్చేటట్లు చూసుకోవాలని కోరారు. 17 శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులందరూ సహకరించాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రాజేందర్, డైరెక్టర్‌లు ఏలేటి వెంకటేశ్వర్‌రెడ్డి, వాకిటి భూమారెడ్డి, తేలు ముత్యంరెడ్డి, ఉదయగిరి లింబాద్రి, సీఈవో రమేష్, సిబ్బంది ప్రేమ్, రైతులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ట్రైనింగ్ ప్రోగ్రాం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం ఇటీవల నిర్వహించే తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా 52 మంది అధికారులకు ఎంపిడివో,ఎమ్మార్వో,ఎంఈవోల ఆధ్వర్యంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ,కుల సర్వేకు సంబంధించి సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనే సభ్యులకు బీర్‌పూర్ హైస్కూల్లో ఒక రోజు ట్రైనింగ్ ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు సర్వే చేసే విధివిధానాల గురించి దిశానిర్దేశం చేశారు.సర్వేలో భాగంగా వారు చూడాల్సిన అంశాలను గురించి ప్రతి ఇంటిని సందర్శించినప్పుడు తీసుకోవాల్సిన వివరాల గురించి ఎంఈవో ఎంఆర్‌వో ఎంపిడివో వివరించారు.ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల ప్రత్యేక అధికారి చిట్టు,ఎమ్మార్వో ముంతాజ్బ్ ఉద్దీన్,ఎంపిడివో లచ్చాలు,ఎంఈవో నాగభూషణం,ఎఎస్‌వోలు సమగ్ర సర్వేలో పాల్గొనే అధికారులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి నిర్మాణంలో..విలువైన గృహాలు, భూములు కోల్పోతున్నాం

**- అలైన్‌మెంట్ మార్చాలని బండి సంజయ్, ఆది శ్రీనివాస్‌లకు విజ్ఞప్తి**

**- మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కలిసిన భాదితులు**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 04, ప్రభాతవార్త:



సిరిసిల్ల మానేరునది మీదుగా నిర్మించనున్న జాతీయ రహదారితో బైపాస్ రోడ్డులో ఉన్న గృహాలు, విలువైన భూములు కోల్పోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్చి తమను ఆదుకోవాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లను భూములు కోల్పోతున్న బాధితులు సోమవారం కలిసారు. సిద్దిపేట కలెక్టరేట్ వెనుక వైపు నుంచి కొమటి చెరువు సమీపం నుంచి సిద్దిపేటకు చేరుకుని అక్కడ నుంచి జక్కాపురం, రామచంద్రాపూర్, నేరెళ్ల, సారంపల్లి, బద్దెనపల్లి, తంగళపల్లి గ్రామాల వద్ద బైపాస్‌లతో రోడ్డు నిర్మించనున్నారు. అక్కడ నుంచి సిరిసిల్ల పట్టణ మానేరునది మీదుగా వంతెన నిర్మించి బైపాస్ రోడ్డులో కొన్ని చిన్నచిన్న వంతెనలు నిర్మించేందుకు డిపిఆర్ సిద్దం చేశారు. ఇటీవలనే గుగూల్ మ్యాప్ కూడ రావడంతో భూములు, భవనాలు కోల్పోతున్న బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో బైపాస్ రోడ్డులో నిర్మించనున్న రహదారి అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లను బాధితులు కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో మొదటి బైపాస్ రోడ్డు నిర్మాణంలో బాగంగా తాము ఎంతో విలువైన భూములు కోల్పోవడం జరిగిందని తిరిగి రెండవసారి నేషనల్ హైవే ఏర్పాటుతో గృహ సముదాయాలు, భూములను పెద్ద ఎత్తున కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జిల్లాలో అతి ముఖ్యమైన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, నర్సింగ్ కళాశాల, సబ్ రిజిస్టర్ కార్యాలయం తదితర కార్యాలయాలు కొత్తగా నిర్మించనున్న హైవే రోడ్డుకు అవతల వైపుకు ఉండడంతో ప్రజలకు అటువైపు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని బండి సంజయ్, ఆది శ్రీనివాస్‌లకు వివరించారు. పట్టణ శివారు ప్రాంతాల నుంచి ఈ రహదారి నిర్మించేలా అలైన్‌మెంట్ మార్చాలని వారిని కోరారు. అలైన్‌మెంట్ మార్చే విషయంలో తగిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని బండి సంజయ్, ఆది శ్రీనివాస్‌లు బాధితులకు తెలిపారు. ఆ తరువాత మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణిని బాధితులు కలిసి అలైన్‌మెంట్ మార్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**- రైతులు అధైర్యపడవద్దు... చివరి గింజ వరకు కొంటాం**

**- ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి రైతులు ఆగం కావద్దు**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.




ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు వరి ధాన్యం కొనట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదునాం చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం రైస్ మిల్‌లకు ఇచ్చిన ధాన్యానికి బియ్యం రికవరీ సక్రమంగా జరగక ఈ రాష్ట్ర ప్రభుత్వంపై 11వేల కోట్ల భారం పడ్డదని అన్నారు. దోచుకున్నోడికి దోచుకున్నంత అనే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. ధాన్యం రక్షణ కోసం టార్పాలిన్ కవర్‌లు అందుబాటులో ఉంచి అధికారులు, కాంగ్రెస్ నాయకులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఐకెపి, ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని స్పష్టం చేశారు. ధాన్యం రాకను గమనిస్తూ మరిన్ని కేంద్రాలు ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం మూడు రోజుల్లో రైతుల ఖాతాలో పైసలు జమా చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. గత ప్రభుత్వం రెండు నెలల వరకు కూడా రైతులకు డబ్బులు అందించలేదని తెలిపారు. రైతులపై భారం పడకుండా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు, మొసలి కన్నీరు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 10వేల రూపాయలు అందించి, రైతు ప్రభుత్వం అని నిరూపించిన గనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. రైతులు అధైర్యపడవద్దని, చివరి గింజను కూడా కొంటామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా నాయకులు లింగాల భూపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు పొన్నాల పరశురాం, ఆరెపల్లి బాలు, మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి బైరినేని రాము, మండల నాయకులు గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, జలంధర్ రెడ్డి, బాలసాని శ్రీను, కొత్త రవీందర , వేల్పుల సాయి ప్రసాద్, మహిపాల్ రెడ్డి, బాబు, అలి, అభినయ్ గౌడ్, దేవరాజు, బండి పరశురాం, మిరల శ్రీనివాస్ యాదవ్ తదితరులున్నారు.

# డ్రైఫ్రూట్స్‌తో బొమ్మలు

**- పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న కందేపి రాణి ప్రసాద్**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 04, ప్రభాతవార్త ః

డ్రైఫ్రూట్స్‌తో బొమ్మలను తయారు చేస్తూ అవగాహన కల్పించేందుకు ప్రముఖ బాల సాహితివేత్త, వైద్య ఆరోగ్య సైన్స్ రచయిత్రి డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ శ్రీకారం చుట్టారు. పండ్లు, పలాలను తింటే ఆరోగ్యం లబిస్తుందని అందరికి తెలిసిన విషయమే. అయితే పిల్లలు అన్ని ఆహర పదార్థాలను తినడానికి ఇష్టపడరు. పండ్లతో పాటు ఎండు పలాలతోను అనేక రకాల బొమ్మలను చేసి పిల్లలకు చూపించడం ద్వారా ఆహర పదార్థాల పట్ల వారికి ఆసక్తి కలుగుతుందని ఆలోచించిన రాణి ప్రసాద్ ఈ డ్రైఫ్రూట్స్‌తో అనేక బొమ్మలను సృష్టిస్తున్నారు. ఆయా బొమ్మల్ని పిల్లలకు చూపించి అందులోని పోషక పదార్థాల విలువల్ని వివరిస్తూ తల్లీ పిల్లలను చైతన్య పరుస్తున్నారు. అంజీర్లు, చెర్రీపండ్లు, బాదంపప్పు, జీడి పప్పు, పిస్తా పప్పు, కిస్‌మిస్‌లు, చియా సీడ్స్ లాంటి అనేక రకాల డ్రైఫ్రూట్స్‌తో యాపిల్, అరటి, బత్తాయి, కమలం, అవకాడ, జుకినీ, కివీ, డ్రాగన్ ఫ్రూట్స్ వంటి పండ్లతోను బొమ్మలు తయారు చేసి తమ ఆసుపత్రికి వచ్చే పిల్లలకు ఎగ్జిబిషన్ల రూపంలో చూపిస్తున్నారు. వాటిని ఎటా తయారు చేసుకోవచ్చో..వాటిలోని పోషకవిలువలు ఎంటో కూడ వివరిస్తున్నారు. అలాగే వాటిని వ్యాసాలుగా రాసి పత్రికల్లో ప్రచురించేలా చేస్తున్నారు. పిల్లలకు డ్రైఫ్రూట్స్ తినడం పట్ల ఆసక్తిని కలగజేయడం లక్ష్యంగా బొమ్మలు చేస్తున్నట్లు డాక్టర్ రాణి ప్రసాద్ పెర్కొన్నారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడమన్నది చాల పెద్ద సమస్యని ఈ సమస్యను పరిష్కరించేందుకు బొమ్మలు తయారు చేసినట్లు తెలిపారు. పిల్లలకు నోటితో చెప్పడం కన్నా చిత్రాల ద్వారా కథల రూపంలో చెప్పడం వలన చాల ఉపయోగం ఉంటుందని ఆమె తెలిపారు. తమ ఆసుపత్రికి వచ్చే పిల్లల తల్లులకు డ్రైఫ్రూట్స్ ద్వారా కలిగే ప్రయోజనాలను ఉపయోగాన్ని వివరించడం జరుగుతుందని తెలిపారు. గతంలో పొడుపు కథల ద్వారా పిల్లలకు మానవ శరీర అవయవాల్ని పరిచయం చేశారు. అలాగే పిల్లల తల్లుల కోసం మెడికల్ రంగోలీ తయారు చేసి వైద్య శాస్త్రాన్ని ముగ్గుల్లోకి రప్పించారు. పోలీయో చుక్కలు, టీకాలు వేయించే వాటిని కవితలుగా మలిచి తమ ఆసుపత్రి ప్రిస్కిప్షన్ ప్యాడ్‌పై ప్రింటు చేసి ప్రజలను చైతన్య పర్చారు. ఇపుడు పిల్లలకు బలవర్దకమైన ఆహారం మీద ఇష్టాన్ని పెంచేలా తన కళల ద్వారా ప్రయత్నం చేయడంతో పాటు కళ అనేది మానసిక ఆనందం కోసమే కాకుండ పదిమందిని జాగృతం చేస్తే చాలని రాణీ ప్రసాద్ నిరూపిస్తున్నారు.






# కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 12వార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పోందాలని అన్నారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. అనంతరం చంద్రంపేట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేశం, శ్రీనివాస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని కళాకారుల సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళజాతతో ప్రజలకు సోమవారం ముస్తాబాద్ మండలం రాంలక్షణపల్లిలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యంశ్రీ 10లక్షలకు పెంపు, వంట గ్యాసు 500రుపాయలకు అందించడం జరుగుతుందని తెలిపారు. రెండువందల యూనిట్ల కరెంట్ బిల్లు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రం, శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కర్‌టు ఓనర్ షెడ్ కార్మికులకు అందించాలి

**- పవర్‌లూంవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముషం రమేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




కార్మికులకు వర్కటు ఓనర్ షెడ్‌లను అందించి శ్వాశత ఉపాధి కల్పించాలని వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముషం రమేష్ అన్నారు. అపెరల్ పార్కు లోని షెడ్‌లను ధాన్యం, సెస్ సంస్థకు అందజేయవద్దని సిఐటియి అధ్వర్యంలో ధర్నా సోమవారం చేనేత జౌళిశాఖ కార్యాలయం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిఐటియి అధ్వర్యంలో ఎన్నో పోరాటల పలితమే వర్కటు ఓనర్ షెడ్ గత ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని తెలిపారు. యారన్ సబ్సిడి 10శాతం కార్మికులకు అందిచాలని అన్నారు. షెడ్‌లను కార్మికులకు వెంటనే అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి, దేవదాస్, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి.. రైతుల ఓట్లు కావాలి

- వారు పండించిన వరిపంట వద్దా..? ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికార దాహంతో, రాష్ట్ర రైతాంగానికి సబ్బండ వర్గాల ప్రజలకు ఆచరణకు అమోదయోగ్యం కానీ, కల్లబొల్లి హామీలు గుప్పించి, రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లే కావాలి కానీ.. వారు పండించిన వ్యవసాయ ఉత్పత్తులు, అందులో వరిధాన్యం కొనుగోళ్లు చేసే నాధుడు లేక రైతులు రోడ్లమీద పడ్డారని హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్‌లో గత 15రోజులుగా వరిధాన్యం ఆరబెట్టి, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, స్థానిక మాజీ ఎంపిపిలు, జెడ్పిటిసిలు, రైతు సంఘం నాయకులు, సర్పంచులు మార్కెట్ యార్డును సందర్శించి, రైతుల సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్త చేసారు. రైతు భరోసా సహకారం లేక, రైతు రుణమాఫీలు లేక, ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులుసప్పులు చేసి, ఆరుగాలం కష్టించి పండించిన వరిధాన్యాన్ని రైతుల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయడంలో పూర్తి విఫలమైందని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆనాడు 10 సంవత్సరాల కాలంలో నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతుల పంటలు మిల్లులకు చేరకముందే గన్నీ సంచులు పంపించి, మిల్లులకు ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లు చేసి, ప్రతి వరి గింజను కొనుగోలు చేసారని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. నేడు కా ంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వంగానే మిగిలిపోయిందని, గ్రామాలలో నెల రోజులుగా వరిధాన్యం మార్కెట్‌కు వస్తున్న వరిధాన్యం కొనుగోలు చేయడంలో, ఇప్పటి వరకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. గ్రామాలలో ఒక పక్క కోతులు, మరో పక్క పంది కొక్కులు పంటలను నాశనం చేస్తుంటే రైతులు కల్లాల కాడ.. రేయింబగళ్లు కాపలకాస్తున్నారని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. నాడు ఎన్నికల సమయంలో రైతుల మద్దతు కోరిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ధర ఇవ్వడంలేదని, ముఖ్యమంత్రిగా వడ్ల కొనుగోళ్లపై ఈ రోజు వరకు ఏ ఒక్కరోజైన సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులతో రివ్యూ మీటింగ్ చేపట్టారా..? అంటూ కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. రైతుల ఓట్లను మాత్రమే కాకుండా వరి పండించిన పంటలను సకాలంలో మద్దతు ధరలు చెల్లించి, కొనుగోలు చేయవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లకు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) అక్కడక్కడ ఏర్పాటు చేసిన ఎక్కడ కూడా సిసిఐ వంద క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసిన దాఖలాలు లేవన్నారు. రైతుల పండించిన మొక్కజొన్నలకు ఈరోజు వరకు కొనుగోలు కేంద్రాలు లేవని, మక్కలకు మద్దతు ధర కూడా లేవని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. 7521 రూపాయలకు కొనుగోలు చేయవల్సిన పత్తి, అనేక తిరకాసులు పెడుతూ పత్తి రైతులను నిలువున దోచుకుంటున్నారని ఆయన అన్నారు. నాడు కరోనా సమయంలో కేసిఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించిన విషయాన్ని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. కేసిఆర్ రైతుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలను ఆపి, రైతుబంధు ఆపలేదన్నారు. 10 సంవత్సరాల పాలనలో 11సార్లు రైతులకు 72వేల 815 కోట్ల రూపాయలు రైతుబంధు అందించారని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి తత్సారం చేయకుండా, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, నేరుగా రైతుల నుండి మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి, ప్రభుత్వాన్ని నిలదీస్తామని కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు కళ్యాణి లక్ష్మణ్, నవీన్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఇంద్రాసేనారెడ్డి, కెడిసిసి డైరెక్టర్ కృష్ణప్రసాద్, కమలాపూర్ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు ఆశోక్, రమేష్, వెంకటేశ్వర్లు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నేతలు పలువురు పాల్గొన్నారు.

## నేడు మంథనికి అయోధ్య రామ యంత్ర రథయాత్ర

**మంథని - ప్రభాతవార్త:** అయోధ్యలో ప్రతిష్టించబోయే రామయంత్ర రథయాత్ర మంగళవారం మంథని పట్టణానికి చేరుకుంటుందని రామయంత్ర రథయాత్ర కోఆర్డినేటర్ బొబ్బిలి శ్రీధర్ తెలిపారు. జగద్గురు కంచి కామకోటి పీఠాధిపతుల ఆజ్ఞ మేరకు కంచి నుండి అయోధ్యకు రామయంత్ర రథయాత్ర కొనసాగుతుందని ఈ రామయంత్రం సుమారు 150 కిలోల బంగారు పూతతో తయారు చేసిన ఈ యంత్రాన్ని కొన్ని సంవత్సరాల నుండి కంచి పీఠంలో పూజలు చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనిని అయోధ్యలోని మొదటి అంతస్తులో సీతారామచంద్ర ఆంజనేయ సమేత విగ్రహ ప్రతిష్టలో ఈ యంత్రాన్ని ఉంచటం జరుగుతుందని తెలిపారు. ఈ రామ యంత్రాన్ని దర్శించుకుని పూజించుకుని రాముని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ రామ రథయాత్ర మంగళవారం సాయంత్రం 5గంటలకు గాంధీచౌక్ నుండి ప్రారంభమవుతుందని భక్తులు శోభయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సీనియర్ సిటిజెన్లు సమాజానికి మార్గదర్శకులు

**అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సీనియర్ సిటిజెన్లు సమాజానికి మార్గదర్శకులని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అన్నారు. సోమవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు చేపట్టిన బిఎస్ లతను అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిదులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ముద్రించిన పిలుపు పుస్తకాలను అడిషనల్‌కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, ఎండి యాకూబ్, బాలయ్య, ఎండి ఎక్బాల్, ఎండి జాఫర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు.





## వైద్య వృత్తి చాలా గొప్పది

**వైద్యులు కనిపించని దేవుళ్లతో సమానం మానవతా దృక్పథంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సమాజంలో వైద్యవృత్తికి,ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. ఎంబిబిఎస్ 2024 బ్యాచ్ స్టూడెంట్స్ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. సోమవారం రోజున స్థానిక మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ 2024 బ్యాచ్ స్టూడెంట్స్ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్‌గా మారడం అనేది చిన్న విషయం కాదని, ఎంతో కృషి, పట్టుదల ఉంటే కానీ ఇక్కడి వరకు రాలేరని దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా వైద్యులుగా మారిన తర్వాత వైద్య సేవలు అందించాలంటే ముందుగా నిస్సహాయత, మానవతా దృక్పథం యొక్క విలువలు తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ఎక్సలెన్స్ సర్టిఫికేట్లను కలెక్టర్ ప్రధానం చేశారు. ముందుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్ఎస్ఎస్ ఖాద్రి మాట్లాడుతూ కళాశాల సౌకర్యాలను వివరించి విద్యార్థుల ప్రతిభను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంటెంట్ డాక్టర్ రాములు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ చేయడం చట్టరీత్య నేరం

**జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ర్యాగింగ్ చేయడం చట్ట రీత్య నేరం అని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ విద్యార్థులకు సూచించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మహిళల రక్షణ ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్‌లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉత్తమ డాక్టర్లుగా ఎదుగాలని వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. విద్యా సంస్థలలో యాంటి ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలో కట్టడి చేయాలని అన్నారు. కళాశాల యాజమాన్యలు విద్యార్థుల అలవాట్లు నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని అన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థుల లక్ష్యం కాదని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థినిలు మహిళలు మౌనం విడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నప్పుడే మరింత భద్రత కల్పించగలుగుతామని అన్నారు. జిల్లా షీటీం నెంబర్ 8712656425 ఫిర్యాదుల చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు ఈ సమావేశంలో డిఎస్పి చంద్రశేఖర్ ,కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**పెగడపల్లి- ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు. మండలంలోని పెగడపల్లి సహకార సంఘం అధ్వర్యంలో నిర్వహించే, ఐతుపల్లిలో ఐకెపి అధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వరి ధాన్యం విక్రయించటంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, పవర్ కనెక్షన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారి మనోజ్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రర్ సాయికిరణ్, తహసీల్దార్, రవీందర్, సిఈవో గోపాల్‌రెడ్డి, ఏపీయం సమత తదితరులు పాల్గొన్నారు.



# 2028లో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యం

**ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలందిస్తా**

**ప్రతిఎన్నారై 5 మంది విదేశీయులను ఇండియాలో పర్యటించేలా కృషి చేయండి**

**యూఎస్‌లోని 'వరల్డ్స్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ' ఎన్నారైలతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్త పాలనను కొనసాగిస్తోందని, శాంతిభద్రతలు అదుపులో లేకుండా పోతున్నాయని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పొలిటిక్స్ చేస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఒక సమస్య వస్తే దానిని పరిష్కరించకుండా మరో సమస్యను సృష్టించి అందరిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. సోమవారం రోజున కరీంనగర్‌లోని తన కార్యాలయంలో'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ' అసోసియేషన్‌కు చెందిన ఎన్నారైలతో 'జూమ్' ద్వారా సంభాషించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, అసోసియేషన్ ప్రతినిధులు పవన్, క్రిష్ణారెడ్డి, విలాస్ జంబుల, నిర్మలారెడ్డిలు ఈ 'జూమ్' లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ నరేంద్రమోదీ మూడవ సారి ప్రధాని అయ్యాక దేశాన్ని కొత్త పంథాలో, రాత్రింబవళ్ళు, ప్రతి మంత్రిత్వ శాఖ పనితీరు, పురోగతిపై ఎప్పటికప్పుడు రివ్యూచేస్తున్నారన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఎన్నికల తరువాత అన్ని రాష్ట్రాల అభివృద్ధే లక్ష్యంగా, తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ కుటుంబ నియంత, అవినీతి పాలనతో విసిగిపోయిన ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ ఓటేసి గెలిపిస్తే.. పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని వాపోయ్యారు. రైతు భరోసా ఇవ్వడం లేదు. ఇంకా 20 లక్షల మందికి రుణమాఫీ చేయలేదు. రూ.8 వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించలేదు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో 2028లో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అన్నారు. అందుకోసం ఆర్యకర్తలంతా పోరాడేందుకు సిద్ధమైనారు. బీజేపీ అధికారంలోకి వస్తే దేవాలయాలను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ ప్రమేయం లేకుండా ఆలయాలను తీర్చిదిద్దుతాం. ఆదాయం కోసం కాకుండా హిందూ ధర్మం, ధార్మికత, భక్తి భావం పెంపొందేలా ఆయాల్లో సేవలందిస్తామన్నారు. విదేశాల్లో స్థిరపడ్డ ఎన్నారైలంతా భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. భారతదేశం అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఎన్నారై తన వంతుగా కనీసం 5 గురు విదేశీ కుటుంబాలను భారత్‌లో పర్యటించేలా చేయాలని తెలిపారు. తద్వారా భారతీయ పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతోపాటు భారతీయ సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయ గొప్పదన్నాని ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.






## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**కరీంగర్ టౌన్, ప్రభాతవార్త :** కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు, ముగ్దుంపూర్, చామనపల్లి, గ్రామాల్లో ఫ్యాక్స్, ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కరీంనగర్ శాసన సభ్యుడు మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాం సుందర్‌రెడ్డి, దుర్శేడ్ ఫ్యాక్స్ చైర్మెన్ తోట తిరుపతి, వైస్ చైర్మెన్ గోనె నర్సయ్య, డైరెక్టర్లు కుంభం అంజలి, కందుల రమేష్, దాడి లక్ష్మన్, అంజయ్య, మాజీ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, మాజీ సర్పంచ్‌లు శ్రీధర్, రాజయ్య, జక్కం నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్‌లు సంకిశాల సంపత్ రావు, ఆరే శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీలు బుర్ర తిరుపతి, మోహన్, అధికారులు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో భగవతి విద్యార్థులు

**కరీంనర్ టౌన్, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి వుషు పోటీలలో భగవతి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.స్నిత్తిక రాష్ట్ర స్థాయిలో 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని, రంగారెడ్డి జిల్లాఓ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి స్విమింగ్ పోటీలలో ఎస్ అనీహశ్రీ 3 వస్థానం నిలిచి కాంస్య పతకాలు సాధించారని పాఠశాలల చైర్మన్ బి. రమణా రావు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ పాఠశాల నుంచి జాతీయ స్థాయికి కూడా విద్యార్థులు పాల్గొనేలా వారికి తర్ఫీదు ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాల విద్యార్థులు క్షేత్ర సందర్శన



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** పారమిత ఉన్నత పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులు సోమవారం రోజున సిద్దిపేటలోని కోమటిచెరువు, తీగల వంతెన, ఉద్యాన వనాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రకృతిలోని సాగు భూమిని పరిశీలించారు. ఉద్యాన వనంలో రకరకాల వృక్షాలు, చెరువులో నివసించే జీవరాసులను గూర్చి తెలుసుకున్నారు. క్షేత్ర పర్యటనలో విద్యార్థులు అమూల్యమైన నటువంటి విషయాలను తెలుసుకున్నందుకు పారమిత పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాద్‌రావు అభినందించారు. ఇలాంటి పర్యటనలు పిల్లల పాఠ్య అవగాహనకు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటనలో సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళాభారతి పనులు తనిఖీ చేసిన కలెక్టర్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని కళాభారతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. రూ.18 లక్షలతో చేపట్టిన స్టేజి, కలరింగ్, ఎలక్ట్రికల్ వర్క్స్, మరుగుదొడ్ల నిర్మాణం, సౌండ్ సిస్టం, ఉర్సీలతో పాటు ఇతర మరమ్మతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ ఆయూబ్ ఖాన్, ఈఈ యదగిరి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న జివిఆర్, నారదాసు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మానకొండూర్ మాజీ జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్ తల్లి రాధమ్మ అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అంత్యక్రియల్లో పాల్గొని మృతురాలు రాధమ్మ మృతదేహానికి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినంధించిన వీసీ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించిన శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.ఉమేష్ కుమార్. జాతీయ సాహస శిబిరం 2024 పదిరోజుల శిక్షణ కార్యక్రమాన్ని ధర్మశాల హిమాచల్ ప్రదేశ్‌లో విజయవంతంగా ముగించుకొని వచ్చిన పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను వీసీతో పాటు ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కాంటిజెంట్ లీడర్ డా.పదాల తిరుపతి, వైస్ ఛాన్సలర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. కంచ తిరుపతి, ఆ.వాణిశ్రీ, డా. స్వప్న, డా. శ్రీనివాస్ యాదవ్, డా. ఆదెపు శ్రీనివాస్, డా.అర్జున్, డా. వి రాజేశం, డా. గోలి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# రైతులు దళారులకు ధాన్యం విక్రయించవద్దు

**మానకొండూర్ సొసైటీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి**



**మానకొండూర్, ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంటను దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని మానకొండూర్ సొసైటీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొండపల్కల, గంగిపల్లి, ఖాదర్‌గూడెం, అన్నారం, లింగాపూర్, సదాశివపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ సొసైటీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం మద్దతు ధర పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం వరిధాన్యానికి క్వింటాలుకు రూ.500బోనస్ అందించనుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సంఘం డైరెక్టర్లు కుర్ర వెంకటస్వామి, బండి రమ, కర్నాకర్‌రెడ్డి, మాడ తిరుపతిరెడ్డి, సుధారాణి, వాల అంజిత్‌రావు, మీస సత్యనారాయణ, సంఘం కార్యదర్శి పాకాల లక్ష్మారెడ్డి, మండల నాయకులు గుర్రాల వెంకట్‌రెడ్డి, చలిగంటి ఓదెలు, శ్రీనివాస్‌రెడ్డి, బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే పేరుతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఒక పూట మూసివేత సరికాదు

### టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి

కమలాపూర్, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనకు సర్వేల పేరుతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఒక పూట మూసివేత సరికాదని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కమాలాపూర్ మండలంలోని గూడూరు ప్రాథమిక పాఠశాలలో మండల కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి హాజరై మాట్లాడుతూ.... ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేను ఆహ్వానిస్తున్నామని, కానీ సర్వేల పేరుతో మధ్యాహ్నం పాఠశాలలకు సెలవులు ఇవ్వడం వల్ల ప్రాథమిక పాఠశాలలో విద్యా ప్రమాణాలు పడిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత, రెసిడెన్షియల్ పాఠశాలలో అదనంగా ఉన్న ఉపాధ్యాయుల సంఖ్యను గుర్తించి అన్ని పాఠశాలల యొక్క పనివేళలకు ఆటంకం కలగకుండా విధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం టిపిటిఎఫ్ జిల్లా



అధ్యక్షులు ముత్యాల రఘుపతి మాట్లాడుతూ.... ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏ లు అన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కమలాపూర్ టిపిటిఎఫ్ మండల బాధ్యులు లకుం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, ఉజ్జేతుల రాజు, వెంగళ చంద్రమౌళి, నిగ్గుల బిక్షపతి, పార్ట్ టైం ఇన్స్పెక్టర్ లకుం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

కమలాపూర్, ప్రభాత వార్త:



సిఎంఆర్ఎఫ్ చెక్కులను కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్ళి సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. కాగా ఆయన దృఢమైన సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజల ఇండ్ల వద్దకే వెళ్ళి సహాయం అందిస్తు వారి అభివృద్ధి దోహదం చేస్తు ప్రజలకు ఎంతో మద్దతుగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు కళ్యాణి లక్ష్మణ్, నవీన్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, కేడీసిసి డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలకు విద్యుత్ మౌళిక సదుపాయాల కల్పన

### గ్రామాలకు విద్యుత్ మౌళిక సదుపాయాల కల్పన

### పొలం బాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ

కమలాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిఎస్ ఎన్పిడిసిఎల్) కమలాపూర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడిఈ) వంశీ ఆధ్వర్యంలో ఉప్పల్ గ్రామంలో ఏఈ రాములు ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలో పొలం బాట కార్యక్రమం జరిగింది. రైతుల తమ స్టార్టర్లు, ఫీజులు, స్టార్ట్ బాక్స్‌లను నాణ్యత కోసం తనిఖీ చేయడం, భద్రతా ప్రమాణాలను పాటించడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. వోల్టేజి సమస్యలను నివారించడానికి కెపాసిటర్లను అమర్చడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రైతులు ఏమైనా విద్యుత్ సమస్యలను వెంటనే అధికారులు తెలియజేయాలని వారు రైతులను కోరారు. గూడూరు గ్రామంలో ఏఈ రాములు పొలాల్లోని విద్యుత్ స్తంభాలు, మోటార్లు, హైటెన్షన్ వైర్లను పరిశీలించి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా






చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాలకు నిరంతరాయంగా విద్యుత్ ను అందించడమే ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, శామ్యూల్, షాబుద్దీన్, విద్యాసాగర్, రాజు, సంపత్ రెడ్డి, సురేష్, లైన్ ఇన్స్పెక్టర్ విజయేందర్, ఎల్ఎం మహేందర్, సునీల్, సెక్షన్ సిబ్బంది, గ్రామ ప్రజలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ చొరవ విద్యుత్ మౌళిక సదుపాయాలను మెరుగుపరచడం, రైతుల సమస్యలను పరిష్కరించడం, వ్యవసాయ వృద్ధి, అభివృద్ధిని ప్రోత్సహించడమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టారు.

## నేత్రదాత అయిత సమ్మయ్య సంస్మరణ సభ

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణ అంబేద్కర్ కాలనీకి చెందిన నేత్రదాత అయిత సమ్మయ్య గత నెల 24వ తేదిన మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత నివాసంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభను ఏర్పాటు చేసి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా కన్వీనర్ మచ్చగిరి నరహరి, క్యాతం మల్లేశం అవగాహన కల్పించి కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కూతుళ్ళు, అల్లుళ్ళు, గంధం నవ్యశ్రీ, సతీష్, ఉప్పు రావూరి దివ్యశ్రీ, మదన్, తాటిపల్లి కావ్యశ్రీ సతీష్ సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివనందయ్య, చిదురాల శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు తెలిపారు.

## తక్షణమే పంట సేకరణ చేపట్టాలి

### బిజెపి డిమాండ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల పంటలను వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ సురేష్ కు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో విఫలమైందని, దీంతో రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారని అశోక్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించడం లేదని, ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలన్ని వడ్ల కుప్పలతో నిండిపోయి, స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రైతులు పంట కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గన్ని సంచులు, టర్పాలిన్లు కనీసం అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కొనుగోలు విషయంలో ఎలాంటి కోర్రీలు లేకుండా పంటను కొనుగోలు చేయాలని, అలాగే అన్ని రకాల సన్న వడ్లకు మద్దతు



ధర చెల్లించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 500 బోనస్ సన్నవడ్లతో పాటగా దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి తరపున రైతులకు మద్దతుగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, హన్మకొండ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి బూర కుమారస్వామి, హన్మకొండ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మౌటం రమేష్ బాబు, సీనియర్ నాయకులు మోకిడే ప్రసాద్, గొంది ఆదిరెడ్డి, మోటం శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, కుమారస్వామి, సదానందం, కొండ కుమార్, గోల్కొండ మొగిళి, జంగిలి సాంబయ్య, నరిగె ఓదెలు, నిగ్గుల శంకర్, కొత్తకొండ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### -- జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జమ్మికుంట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించడం లేదని, ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలన్ని వడ్ల కుప్పలతో నిండిపోయి, స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రైతులు పంట కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గన్ని సంచులు, టర్పాలిన్లు కనీసం అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కొనుగోలు విషయంలో ఎలాంటి కోర్రీలు లేకుండా పంటను కొనుగోలు చేయాలని, అలాగే అన్ని రకాల సన్న వడ్లకు మద్దతు ధర చెల్లించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 500 బోనస్ సన్నవడ్లతో పాటగా దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి తరపున రైతులకు మద్దతుగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జీడి మల్లేష్, కోరే రవీందర్, పల్లపు రవి, మేక సుధాకర్ రెడ్డి, ఐటికాల స్వరూప, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్, రామస్వామి, ముకుందం, సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, యాంసాని సమ్మయ్య, సృజన శ్రీ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

జూలపల్లి,ప్రభాతవార్త :

గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జూలపల్లి మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దాపూర్ ఐకెపి సెంటర్‌ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మొత్తం మీద ఐకెపి సొసైటీ ఏఎంసి కలుపుకొని 15 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కిరణ్మయి, మల్లేశం, ఐకెపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతికి ఎంపిక



జూలపల్లి,ప్రభాతవార్త :

మూడవ తేది ఆదివారం రోజు సుల్తానాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి కోకో పోటీలలో తెలుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విష్ణువర్ధన్ పాల్గొని జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఇంచార్జ్ హెచ్ఎం సంజీవరెడ్డి, ఉపాధ్యాయ బృందం మహేష్, కె శ్రీనివాస్, రజిత, ఎస్ గోపాల్, ఎం వ్యాస కృష్ణ, ఎం శ్రీనివాస్, రాజశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి రమేష్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సునీత, శారధ, సతీష్, సిఆర్‌పి పాల్గొని విద్యార్థి విష్ణువర్ధన్‌ను అభినందించారు.

## గోదల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బురఖాన్మియపేట మాజీ సర్పంచ్ ఎలిగేడు సింగిల్ విండో మాజీ చైర్మన్ గోదల శ్రీనివాస్‌రెడ్డి కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావు పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వీరి కుటుంబాన్ని అదుకుంటామని తెలిపారు. ఎమ్మెల్సీ వెంట మాజీ సర్పంచి మండిగ రాజనరసయ్య, కాల్వశ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, నారాయణపల్లె మాజీ సర్పంచ్ మాడ కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సాయి, పవన్, గుడుగుల మహేందర్, శరత్‌రెడ్డి, ముత్తుకుల మల్లేషములు ఉన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎంహెచ్ఓ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్వగృహములో సోమవారం పెద్దపల్లి జిల్లా డీఎంహెచ్ఓ అన్న ప్రసన్న కుమారి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని మాతంగి కాలనీకి చెందిన సాయి నితిన్ సోమవారం మృతి చెందగా, కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. నితిన్ మృతదేహం పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట 44వ డివిజన్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి జెవి రావు, నాయకులు ఇనుముల సత్యం, నీరటి శ్రీనివాస్, కోడి రామకృష్ణ, శ్రీధర్, బండారి శ్రీనివాస్, శ్యాం, రమేష్, హరికృష్ణ ఉన్నారు.

## బాధితుని కుటుంబానికి సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన గొడుగు శకుంతల కుమారుడు కుమార్ కుటుంబానికి సోమవారం సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, నిత్యవ సరుకులను అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ సోమవారం అందజేశారు. అదేవిధంగా బతుకమ్మ ఛానల్ రిపోర్టర్ కంది నాగరాజు వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. గొడుగు శకుంతల, ఆమె కుమారుడు కుమార్ ఇద్దరికీ కాలుకు ఇన్ఫెక్షన్ సోకి అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఎలాంటి పనులు చేసుకోకుండా ఇంటికే పరిమితం కావడంతో ఇల్లు గడవటం ఇబ్బందిగా మారడంతో విషయం తెలుసుకొని సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కంది సుజాత, మేడగోని స్వప్న, గాదం సరిత, లక్ష్మి, కొప్పుల శ్రీనివాస్ తదితరులున్నారు.

## జాతీయ స్థాయి సెలెక్షన్స్‌కు విద్యార్థుల ఎంపిక

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఈ నెల 2, 3న సంగారెడ్డి ఎస్టీ ఆంథోని హైస్కూల్‌లో నిర్వహించిన 68వ ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్ర స్థాయి కరాటే సెలక్షన్స్‌లో జపాన్ షిటోరియో కరాటే స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి సెలెక్షన్స్‌కు ఎంపికయ్యారు. సెలక్షన్స్‌లో శ్రీ వర్షిణి, ఎం.ముక్తిశ్రీ, బి.సహస్ర, సృష్టి, పి.సహస్ర ప్రతిభ కనబరిచి పతకాలు సాధించగా, వీరు డిసెంబర్‌లో పంబాజ్‌లో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైనట్లు కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్ తెలిపారు. జాతీయ స్థాయి సెలెక్షన్స్‌కు ఎంపికైన వారిని కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, సెక్రటరీ ఎం.రమేష్, జిల్లా ఎస్‌జిఎఫ్ఐ సెక్రటరీ కె.శ్రీనివాస్, సీనియర్ ఇన్ స్ట్రక్టర్స్ ఎస్.శ్రీనివాస్, కె.శ్రావణ్ పటేల్, నిదీష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, అభిజ్ఞ, శివ శ్రీ, స్పోర్ట్స్ కౌన్సెల్ సెక్రటరీ బానేష్ రావు, స్పందన కాల్ సెక్రటరీ వీరవిహార్ అభినందనలు తెలిపారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## పదోన్నతిపై వెళ్తున్న ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




సింగరేణి జిఎం ఎస్టేట్స్‌గా పదోన్నతిపై వెళ్తున్న ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణను ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ నాయకుడు గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొని పదోన్నతిపై వెళ్తున్న ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణకు శాలువాలు కప్పి, మోమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో తనకున్న అనుభవంతో కిష్టపరిస్థితుల్లో గనులు నడిపేందుకు సహకరించిన ఉద్యోగులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మెనేజర్ ఉదయ్ హరిజన్, రక్షణాధికారి శ్రీనివాస రావు, సంక్షేమాధికారులు సునీల్ ప్రసాద్, సాయికృష్ణ, యూనియన్ నాయకులు డిటి రావు, వెంకటస్వామి, శ్రీనివాస రావు, ప్రభాకర్ రెడ్డి, కొలిపాక సారయ్య, సాంబయ్య, చంద్రయ్య, రవి కుమార్, పెద్ది సమ్మయ్య, ఆకుల మల్లయ్య, కిషన్ నాయక్, ప్రవీణ్ రెడ్డి తదితరులున్నారు.

## కట్ చేసిన అండర్ గ్రౌండ్ అలవెన్సులు ఇప్పిస్తాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కార్మికులకు కట్ చేసిన అండర్ గ్రౌండ్ అలవెన్సులు ఇప్పిస్తామని గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ అన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ 2 వకీలుపల్లి గనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ కార్మికులు సర్ఫేస్‌లో పని చేసి అండర్ గ్రౌండ్ అలవెన్స్ అదనంగా తీసుకున్నారని కార్మికులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా యాజమాన్యం రికవరీ చేయడాన్ని ఖండించారు. కొన్ని యూనియన్‌లు ఎఐటియుసిపై పనిగట్టుకొని బదునాం చేయాలని చూస్తున్నాయని, వారి మాటలు నమ్మకుండా కార్మికులు వాస్తవాలను గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, జిగురు రవీందర్, బి.సంపత్, ఎ.నరేష్, విజయ్ కుమార్, రవీందర్, సంపత్ తదితరులున్నారు.

## వేతనంలో కోత విధించడం సరికాదు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి వకీలుపల్లి గనిలో అండర్ గ్రౌండ్ కార్మికులను సర్ఫేస్‌లో కంపెనీ అవసరం కొరకు పని చేయించుకొని, గత సంవత్సరన్నర కాలం నుంచి కార్మికులకు ఉన్నటువంటి అండర్ గ్రౌండ్ అలవెన్స్‌లను కార్మికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి అక్టోబర జీతం నుంచి కోత విధించటాన్ని ఐఎన్‌టియుసి ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి ఖండించారు. వకీలుపల్లి గనిలో సోమవారం నిరసన తెలిపి, మాట్లాడారు. అదేవిధంగా ప్రధానంగా జనరల్ మజ్దూర్ లెటర్‌ను వెంటనే ఇష్యూ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐరెడ్డి సంపత్ రెడ్డి, బాబు రావు, నున్న జగదీష్, అబ్బిడి రాజిరెడ్డి, సమ్మయ్య, భూమన్న, శ్రావణ్ పటేల్, డంపర్ శ్రీను, అరుణ్, రాహుల్, రాజేందర్ తదితరులున్నారు.

# రైతులను మోసం చేస్తే సహించేది లేదు

- చట్టపరమైన చర్యలు తప్పవు
- వరి, పత్తికి మద్దతు ధర చెల్లించాలి
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త:** ఆహర్నిషలు శ్రమించి దేశానికి వెన్నెముకల నిలిచే రైతులను మోసం చేస్తే సహించేది లేదని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూం గ్రామంలో శివశివాణి కాటన్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ఆద్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని, చాకుంట గ్రామంలో ఫ్యాక్స్ వరి కోనుగోలు కేంద్రాన్ని, వెదురుగట్ట గ్రామంలో డిసిఎంఎస్ నుండి కొత్తగా అనుమతులు పొందిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అను మతులు లేకుండా ఎవరైనా మద్దతు ధర చెల్లించకుండా రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను రైతులు పొంది ఆర్థిక స్వవలంభన పొందాలని అన్నారు. వరి దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిమద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలలో సన్నం వడ్లకు బోనాస్‌గా ప్రభుత్వం ఐదవందల రూపాయలు చెల్లిస్తుందని అన్నారు. రైతులు పండించిన పత్తిని సిసిఐ వారికి విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, డిసిసి జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టె అశోక్, చొప్పదండి పట్టణశాఖ అద్యక్షులు నిజానపురం చందు, నాయకులు ముద్దం తిరుపతిగౌడ్, కట్టెకోల లక్ష్మణ్, పురం రాజేశం, మునిగాల సుధాకర్ గౌడ్, ఆకుల సతీష్, మావురపు రాములు, కడారి శంకర్, కునమల్ల రాజశేఖర్, పత్తిపాక నరేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

# చొప్పదండి వార్త



## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చొప్పదండి ప్రభాతవార్త:



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎక్సైజ్ ఎస్సై కె. లక్ష్మణ్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ క్రిష్ణవేణి హై స్కూల్ కరస్పాండెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పాఠశాలలో నిర్వహించిన మత్తు పదార్థాల వినియోగం దాని పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించగా వారు పాల్గోని మాట్లాడారు. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి, దుమపానం, మద్యపానం లాంటి దురాలవట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు సూచించిన మార్గంలో ముందుకు వెళ్లి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వేల్ఫేర్ జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, కానిస్టెబుల్ స్వప్న,మిషన్ పరివర్తన, కమ్యునికేటర్ మాలతి, శ్రీక్రిష్ణవేణి హై స్కూల్ ఇంచార్జీ మేడి శంబయ్య, ప్రిన్సిపాల్ సంబరాజు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## సత్యనారాయణ స్వామి వ్రతములో సేవలు అందించిన జ్ఞానసరస్వతి సేవాదళ్ సభ్యులు


చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు కరీంనగర్‌లో 101 వైశ్య దంపతులతో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతములో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు పాల్గోని వారి సేవలను అందించారు. శ్రీ శ్రీ శ్రీ మాదవనంద సరస్వతి స్వామి పర్య వేక్షణలో ఈ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను వైశ్య దంపతు లతో నిర్వహించారు. బ్రహ్మశ్రీ మంగళంపల్లి వేణుగోపాల శర్మ, బ్రహ్మశ్రీ గోవిందావరం భూ శంకర శర్మ పురోహితులు వేద మంత్రాల సాక్షిగా పూజ కార్యక్రమాలను నిర్వహించారు. జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి ఆద్వర్యంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో దండే రమా దేవి, గుర్రం విజయ, బొడ్ల సరోజన, గాజుల రమాదేవి, మంద విజయ, బీమనాథుని విజయ, చెట్‌పల్లి సరళ, పెంచికల రమాదేవి, గుర్రం పద్మ, గుర్రం విజయలక్ష్మి, చిలుకలూరి బాగ్యలక్ష్మి, విజయ, మొలుమురి లక్ష్మి, కని కరపు శకుంతల, ఉమ, కొల్లూరి రమాదేవి, సాంబారి రమాదేవి, మేడి కనుకవ్వ,బద్దంలలిత,జాగిరి ఎల్లవ్వ, బట్టు భూలక్ష్మి, పాల్గోన్నారు.

## నర్సరీలో మొక్కల పెంపకంపై అవగహన

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని నందగిరి గ్రామంలో వన నర్సరీలో మొక్కల పెంపకంపై పెగడపల్లి ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డి అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ విత్తన ధశ నుండి మొక్కలను నర్సరీలో ఎలా పెంచాలో క్లుప్తంగా వివరించారు. మండలంలోని 23 గ్రామాలలో మొక్కల పెంపకానికి కావలసిన మట్టిని సేకరించామని తెలిపారు. మొక్కల పెంపకంలో ఎవరు నిర్యక్ష్యం వహించకుడదన్నారు. ఈ కార్యక్రమంలో పారెస్ట్ డిప్యూటి రెంజ్ అధికారి సౌమ్య, ఎంపివో మహేంధర్, ఎపివో అనీల్, ఈసీ రమాపతి, టిఎ రాజేశం, నాని, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డు ఆసిస్టెంట్‌లు, నర్సరీ నిర్వహకులు తదితరులు పాల్గోన్నారు.

## పరీక్ష ప్యాడుల పంపిణి

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా అలుగునూర్‌లో గల సాంఘీక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం సీఓఈ లో సొమవారం గంగిశెట్టి మధురమ్మ మోమెరియల్‌ట్రస్టు హుజురాబాద్ సభ్యులు గంగిశెట్టి దయాకర్ జ్ఞాపకార్థం170 మంది పదవ



తరగతి చదువుతున్నవిద్యార్డులకు పరీక్ష ప్యాడులను ట్రస్టు నిర్వహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్డులకు అందించారు.ఈసందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ విద్యార్డులు పదవ తరగతి ఫలితాల్లో 10 జీపిఎ సాదించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివ ప్రసాద్, సూపరిండెంట్ శ్రీనివాస్, సరేష్ బాబు ఉపాద్యాయులు విద్యార్డులు పాల్గోన్నారు,

## సామాజిక ఆర్థిక స్థితుల సర్వేపై అవగహన

పెగడపల్లి- ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక ఆర్థిక స్థితుల సర్వేపై సిబ్బందికి రైతు వేదిక పెగడపల్లి నందు సోమవారం ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి అవగహన కల్పించారు. ఈ సందర్బంగా ఎలా సర్వే చేయాలి, కుటుంభాల నుండి సమాచారం ఎలా సేకరించాలో క్లుప్తంగా వివరించారు. ఈ కార క్రమంలో ప్రత్యేక అధికారి మనోహర్, తహసీల్దార్ రవీంధర్, ఎంపివో మహేంధర్, నయాబ్ తహసీల్దార్ రాజశేఖర్, ఎఈ షంషీర్ అలీ, విద్యాధికారి సులోచన, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గోన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మానవత్వాన్ని చాటుకుని పలువురికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఈ మేరకు వెదురుగట్ట గ్రామంలో గత కొద్ది రోజుల క్రిందట మడ్డి లక్ష్మయ్య చెట్టునుండి క్రింద పడి గాయలు కాగా ఆయనను పరామర్శించి ఐదువేల రూపాయల నగదును అందజేశారు. అలాగే మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎనగందుల సుకుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయల నగదును అందజేసి నేనున్నానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజా ప్రతినిధుల చిత్ర పటాలకు పాలాభిషేకం

**పెగడపల్లి- ప్రభాతవార్త :** ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కస్తూరిభా పాఠశాల అవరణలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టివిక్రమార్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చిత్ర పటాలకు సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్, నాయకులు కడారి తిరుపతి, తడగొండ రాజు, మందపెల్లి అంజయ్య. ఇస్లావత్ రవినాయక్, చెట్ల కిషన్, కట్ల శ్రీనివాస్, మద్దెల సుధీర్, దీకొండ మహేంధర్, తిరుపతి, తోట మల్లేశం, లింగంపెల్లి మహేష్, కుంచె రాజేంధర్, ఎడ్ల శ్యాంసుంధర్ రెడ్డి, బొడ్డు రమేష్, వంశీధర్ రావు , సుంకె దుర్గప్రసాద్ ,విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.



# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలి**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కొనరావుపేట, ప్రభాతవార్త.



రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, పత్తి రైతులు ప్రభుత్వం అందించే మద్దతు ధర పొంది ఆర్థికంగా బలపడాలని కొనరావుపేట మండల లం సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి రైతులు దళారులకు తమ పంటను విక్రయించవద్దని సూచించారు. జిల్లాలో ఇప్పటికే 200లకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని సేకరిస్తున్నామని, ధాన్యం నిల్వలకు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపేరల్ పార్క్ వద్దనున్న గోదాంలను పరిశీలించామని తెలిపారు. ఇప్పటికే 18వేల కోట్ల రైతు రుణ మాఫీ చేసిందని, సాంకేతిక సమస్యతో కొంత మందికి ఇంకా రుణ మాఫీ జరగలేదని, వారికి కూడా త్వరలోనే చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా కూడా త్వరలోనే పంపిణీ చేయనున్నామని తెలిపారు. జిల్లాలో పత్తి పండించిన రైతులు 8 నుంచి 12శాతం తేమతో తమ పరిధిలోని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తరలించి, విక్రయించాలని పేర్కొన్నారు. పత్తి క్వింటాల్‌కు 7,521 రూపాయలు, 8 నుంచి 12శాతం లోపు ఉన్న పత్తికి 7,200 నుంచి 7,445మద్దతు ధరగా సిసిఐ నిర్ణయించిందని తెలిపారు. ఈ సీజన్ ముగిసిన తర్వాత రైతుల పొలాలోని మట్టి పరీక్షలు చేయించి, దానికి అనుగుణంగా విత్తనాలు ఎంపిక, ఎరువుల వాడకం త్వరలో చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, గొట్టె రుక్మిణి, కచ్చకాయల ఎల్లయ్య, బాలరాజు, నాగిరెడ్డి, కర్రోళ్ల బాస్కర్, సింగిల్ విండో వైస్ చైర్మన్‌లు కాశవేణి మహేష్, అనుపాటి భూమ్ రెడ్డి, వీరవైన తిరుపతి యాదవ్, బాలరాజు, పెంతల శ్రీనివాస్, సిసిఐ పత్తి మిల్లు నిర్వాహకులు రాజు, చంద్రయ్య తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటులో లోపాలను సవరించాలి

**- ఉపాధ్యాయ సంఘం నాయకులు**

చందుర్తి, ప్రభాతవార్త.



ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో జీవో నెంబర్ 25కి విరుద్ధంగా చేపట్టడం వల్ల జిల్లా వ్యాప్తంగా చాలా మంది ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని ఉపాధ్యాయ ఐక్య వేదిక నాయకులు ఎడ్ల కిషన్, వంగ తిరుపతి, కట్కూరి ముఖేష్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మండల విద్యా వనరుల కేంద్రం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం జిల్లా కలెక్టర్‌కు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వివిధ సంఘాల జిల్లా బాధ్యులు, నష్టపోయిన ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా తమ అభ్యర్థలను తెలియజేయడం జరిగిందని అన్నారు. కానీ జిల్లా కలెక్టర్ ఇవన్నీ పట్టించుకోకుండా ఈ సర్దుబాటు ప్రక్రియలో ఎలాంటి మార్పులు, చేర్పులు చేయబోనని, సర్దుబాటు జరిగిన ఉపాధ్యాయులు వెంటన కొత్త పాఠశాలలకు వెళ్లాలని డిఈఓ ద్వారా, వారి మండల విద్యాధికారుల ద్వారా ఉపాధ్యా యులపై ఒత్తిడి తేవడం జరిగిందని అన్నారు. ఆయా పాఠశాలల్లో జాయిన్ కాని పక్షంలో ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తామని చెబుతున్నారని అన్నారు. ఈ సర్దుబాటు ప్రక్రియ వల్ల సీనియర్ ఉపాధ్యాయులు సమీప మండలంలో కాకుండా వారు ప్రస్తుతం పని చేస్తున్న మండలం నుంచి సుదూర మండలాలకు సర్దుబాటు చేయడం వల్ల వారు ఎంతో మానసిక వేదనను అనుభవి స్తున్నారని అన్నారు. ఉపాధ్యాయ ఐక్య కార్యాచరణ వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన సర్దుబాటు చేసిన ప్రక్రియను పునరాలోచించి, జీవో నెంబర్ 25 ప్రకారం నియమాలను అనుసరిస్తూ సర్దుబాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. లేని పక్షంలో ఉపాధ్యాయ ఐక్య జెఏసి పక్షాన మండల, జిల్లా స్థాయిలో పునసర్దుబాటు చేసే వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతామని ఉపాధ్యాయ ఐక్య కార్యాచరణ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఐక్య వేదిక సమన్వయ కర్తలు ఎడ్ల కృష్ణ చైతన్య, తాటికొండ సంజీవ్ కుమార్, పుప్పాల శ్రీనివాస చారి, కోరేపు శ్రీనివాస్, గుర్రం బాలకిషన్, ఎల్.రవి, గుడిమల్ల సురేష్, చంద్రశేఖర్ రాజు, గడప రఘుపతి రావు, రకం రవి కుమార్, ఊరడి మధుసూదన్ రెడ్డి, నెదూరి సంజీవ్, రామస్వామి, కైరి లింగయ్య తదితరులున్నారు.

## సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త.




గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల పెం డింగ్ బిల్లులను ఇవ్వా లని ఛలో హైద రాబాద్ కార్య క్రమా నికి రాష్ట్ర తాజా మాజీ సర్పంచ్‌లు పిలుపునివ్వగా, హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్తున్న మాజీ సర్పంచ్‌లను చందుర్తి పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జోగాపూర్ సర్పంచ్ మ్యాకల పర్శ రాములు, సనుగుల సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, రాంరావుపల్లె సర్పంచ్ కమలాకర్ రావుతోపాటు నాయకులు దప్పుల అశోక్, సిరికొండ శ్రీనివాస్ తదితరులను పోలీసులు హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం వేకువజామున అదుపులోకి తీసుకొని సొంత పూచికత్తుపై మధ్యాహ్నం వదిలి పెట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు నేటికీ బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం కూడా స్పందించడం లేదని వారు అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, లేకపోతే తాజా మాజీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

చందుర్తి, ప్రభాతవార్త.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని చందుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రజావాణిలో తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు నెల రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చిన ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో తూకాలు ప్రారంభించలేదని మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైస్ మిల్లర్లతో చర్చలు జరపకపోవడంతో అలాట్మెంట్ ఇవ్వకపోవడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని అన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. అలాగే సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చైర్మన్ దప్పుల అశోక్, చందుర్తి మండల మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కమలాకర్ రావు, నాయకులు బైరగోని రమేష్, బత్తుల కమలాకర్, మోత్కుపల్లి జలంధర్, రాజిరెడ్డి తదితరులున్నారు.






## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. సత్యనారాయణ వ్రతం, కల్యాణాలు జరిపించుకున్నారు. ఉదయం నుంచే మహిళలు శక్తి శ్రద్ధలతో ఆలయం ముందు రావి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు.

**ఆలయంలో ప్రత్యేక పూజలు...**

కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అర్చకులు మహాన్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆలయంలోని కల్యాణ మండపంలో వైభవంగా మహాలింగార్చన గావించారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**- ఉపాధ్యాయ ఐక్య వేదిక సమన్వయ కర్త బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, జీవో 25 మార్గదర్శకాలను విస్మరిస్తూ ఉపాధ్యాయుల సర్దుబాటులో జరిగిన పొరపాట్లను సవరించాలని ఉపాధ్యాయ ఐక్య వేదిక సమన్వయకర్త బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ అన్నారు. భోజన విరామ సమయంలో మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కొనరావుపేట మండల వనరుల కేంద్రం ముందు ఉపాధ్యాయ బృందంతో నిరసన వ్యక్తం చేసి అందుబాటులో ఉన్న ఎంఐఎస్‌లు నరేందర్, ప్రమీలలకు వినతి పత్రం అందజేశారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిశీలించి, పరిష్కరించాలని కోరుతున్నామని, లేనిపక్షంలో ఉపాధ్యాయుల ఐక్య వేదిక తరుపున సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మండలం సమన్వయ కర్తలు మదన్ లాల్, విక్కుర్తి హనుమండు గౌడ్, రహీం, మాధవి, కవిత, అనూష, సంగీత, భాస్కర్, సంజీవ్, వెంకటేశం తదితరులున్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితునికి ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన తోట రమేష్ అనే యువకుడు కిడ్నీల వ్యాధితో బాధ పడుతుండగా, దాతలు ఆర్థిక సహాయాన్ని అందజే స్తున్నారు. బొజ్జ కిషోర్ అనే ఎన్ఆర్ఐ రమేష్ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను సోమవారం అందజేశారు. ఇప్పటి వరకు దాతలు రమేష్ వైద్యానికి 35వేల రూపాయల వరకు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అజీమ్, కత్తి తిరుపతి గౌడ్, జాకీర్, పిట్టల బాబు, మేడిశెట్టి మధు, యాకుబ్ తదితరులున్నారు.

# ఛలో హైదరాబాద్ తరలివెళ్లకుండా ముందస్తు అరెస్టులు

మంథని - ప్రభాతవార్త



గతంలో పనిచేసిన సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చలో హైదరాబాద్‌కు తరలివెళ్లకుండా సోమవారం తెల్లవారు జామున బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్‌లను మంథని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులో తీసుకున్న వారిలో బిఆర్ఎస్ నాయకుడు సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని శాంతియుతంగా ధర్నా కార్యా క్రమానికి వెలుతున్న తమను పోలీసులు అదుపులోకి తీసుకోవటాన్ని ప్రభుత్వం దిగజారుడు తనానికి నిదర్శమన్నారు. తాము సర్పంచ్‌గా గ్రామానికి చేసిన సేవలకు తాము ఖర్చుపెట్టిన బిల్లులను ఇవ్వాలని డిమాండ్ చేసిన ప్రతిసారి పోలీసులను అడ్డుపెట్టుకుని అరెస్టులు చేయించటం అక్రమ కేసులు పెట్టించటాన్ని మానుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధికి అప్పులు తెచ్చి పనులు చేయటం జరిగిందన్నారు. బిల్లుల కోసం ఇంకా ఎంత మంది ప్రాణాలు బలితీసుకుంటారని ఆయన అన్నారు. సర్పంచ్‌ల పెండింగ్‌బిల్లులు చెల్లించిన తరువాతనే సర్పంచ్‌ల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో పుట్ట వెంకటమ్మ రామయ్య, బందెల లక్ష్మణ్, ఎడ్ల పద్మబాపు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల హామిని నిలబెట్టుకున్న మంత్రి శ్రీధర్‌బాబు

### - గుమ్నూర్ గ్రామంలో 250మందికి గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.500 గ్యాస్ సిలెండర అందజేస్తామని చెప్పిన విధంగా మంథని మండలంలోని గుమ్నూర్ గ్రామంలో సోమవారం 250 మందికి సబ్ సిడీ గ్యాస్ పత్రాలు అందజేశారు. గుమ్నూర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేల్పుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బందెల లావణ్య, పొనగంటి రమేష్, పత్తి స్వామి, సుంకరి బొంద్యాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆకుల శ్రీనివాస , బందెల వెన్నల, యూత్ కాంగ్రెస్ నాయకులు బందెల ప్రభాకర్, నాయకులు బర్ల మొగిలి, రవి, రాంశెట్టి కొమురయ్య,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకాశం మంత్రి శ్రీధర్‌బాబు



సబ్సిడీ గ్యాస్ పత్రాలు అందించినందుకు గ్రామస్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఓసిఎం౹ ప్రాజెక్ట్ అధికారి రాధాకృష్ణ కు సన్మానం

రామగిరి-ప్రభాతవార్త



ఓసిఎం1 బేస్ వర్కుషాప్ లో ప్రాజెక్ట్ అధికారి రాధాకృష్ణ జనరల్ మేనేజర్‌గా పదోన్నతిపై కార్పోరేట్ ఎస్టేట్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా తోటి అధికారులు,కార్మిక సంఘాలు,ఉద్యోగులందరు ఘనంగా సత్కరించారు.వక్తలందరు రాధాకృష్ణ సెవలు కొనియాడారు.సీనియర్ పిఒ వడ్లకొండ సునీల్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఓఎం ఉదయ్ హరిజన్,ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్,హెచ్ఓడి సత్యనారాయణ ఇతర అధికారులు,నాయకులు గడ్డం తిరుపతి,ఎనగందుల సదానందం,నక్క రమేష్,శ్రీనివాస్,దామోదర్ రావు,వెంకటేశ్వర్లు,కిషన్ రెడ్డి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో ఉపాధ్యాయులకు శిక్షణ

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని మోడల్ స్కూల్ లో సోమవారం మండల ఉపాధ్యాయులకు సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే విధి విధానాలను శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడివో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధీ, రాజకీయ, కుల సర్వే, సమగ్ర కుటుంబ ఇంటింటికి సర్వేలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో రైతుల వరి పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సోమవారం స్థానిక తహశీల్దార్ బత్తుల భాస్కర్ కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించడం లేదని, ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలన్ని వడ్ల కుప్పలతో నిండిపోయి, స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రైతులు పంట కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గన్ని సంచులు, టర్పాలిన్లు కనీసం అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కొనుగోలు విషయంలో ఎలాంటి కోర్రీలు లేకుండా పంటను కొనుగోలు చేయాలని, అలాగే అన్ని రకాల సన్న వడ్లకు మద్ధతు ధర చెల్లించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 500 బోనస్ సన్నవడ్లతో పాటగా దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి తరపున రైతులకు మద్ధతుగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ అశోక్, మండల ఎస్‌సి మోర్చా అధ్యక్షులు కనకం సాగర్, శక్తి కేంద్ర ఇంచార్జులు రాసమల్ల శ్రీనివాస్, బొజ్జ సాయి ప్రకాష్, చెర్ల శ్రీనివాస్, దాసరి సంపత్, వడ్లకొండ రాజేందర్, రెడ్డి శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## వేద మహాసభల్లో ప్రతిభ కనభర్చిన విద్యార్థులకు అభినందనలు

మంథని - ప్రభాతవార్త




మంథని పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మంత్రకూట సీతారామ గౌతమేశ్వర వేదపాఠశాలలో వేదాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ఇటీవల ఖమ్మం జిల్లా కేంద్రంలో జనార్ధననాంద స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన వేద మహాసభల్లో అత్యంత ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన నలుగురు విద్యార్థులను సోమవారం సీతారామా సేవాసదన్ అధ్యక్షుడు కెవిఎల్ఎన్ హరిబాబు ఆధ్వర్యంలో అభినందించారు. శ్రీ మంత్రకూట సీతారామ గౌతమేశ్వర వేదపాఠశాలలో ఒజ్జల గణేష్ అవధాని భోదనల్లో విద్యాభ్యాసన చేస్తున్న నలుగురు విద్యార్థులు అత్యంత ప్రతిభకనర్భటమే కాకుండా ప్రశంసాప త్రం నగదు బహుమతి అందుకోవటం పట్ల ఆయన విద్యార్థులను అభినందించారు. స్థానిక సీతారామసేవా సదన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి దుద్దిళ్ల గణపతి, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సంయుక్త కార్యాదర్శి పల్లి ప్రహ్లాద్, కోశాధికారి అంబరీష్, ఉపాధ్యాయులు ఒజ్జల గణేష్ అవధాని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తాలు.మట్టి పెల్లలు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలి

### -వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ

రామగిరి-ప్రభాతవార్త



తాలు,చెత్త చెదారం లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి బోనస్ పొందాలని కమాన్‌పూర్ మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ అన్నారు.సోమవారం పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులు వరి ధాన్యం లో తేమ శాతం 17 ఉండే విధంగా చెత్త,తాలు,మట్టి పెల్లలు,రాళ్ళు.పాడైపోయిన, రంగుమారిన, మొలకెత్తిన,పురుగు తిన్న ధాన్యం,పూర్తిగా తయారుకాని ధాన్యం, ముడుచుకుపోయిన ధాన్యం తక్కువ రకముల మిశ్రమము లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు.నిబంధనల ప్రకారం రైతుకు బోనస్ ఇచ్చేందుకు విదివిధానాలను రూపొందించిందని దాన్ని పాటించిన రైతులకు మాత్రమే బోనస్ వస్తుందని పేర్కొన్నారు.ప్రతి రైతు వరి ధాన్యాన్ని అన్ని విధాల సరిచూసుకోని తీసుకురావాలని కోరారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి

### - ఫ్యాక్స్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఫ్యాక్స్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోకుండా, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్లు పొన్నాల పర్శ రాములు, ఆరెపల్లి బాలు, గుగ్గిళ్ల రాములు, మాజీ సర్పంచ్ అసాని సత్యనారాయణ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు ఏడుమల బాల రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపల్లి ఆనందం, మాజీ ఉప



సర్పంచ్ పెద్దూరి తిరుపతి, మాజీ వార్డు సభ్యులు రెడ్డి పర్శ రాములు, దోర్నాల మల్లారెడ్డి, బెంద్రం నారాయణ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీకాంత్, చిన్నవేణి ప్రశాంత్, చందు, పోచంపల్లి రమేష్, రైతులు, హామాలీలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలి

### - నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలి
### - ప్రతిరోజు అదికారులు పరిశీలించాలి
### - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.జగిత్యాల జిల్లా వైద్య అధికారులతో ఎమ్మెల్యే నివాసంలో జగిత్యాల నియోజకవర్గ వైద్య సేవలు,పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.జగిత్యాల నియోజకవర్గంలో 33 ఆరోగ్య ఉపకేంద్రాలు మంజూరు అయ్యాయని,20 ఆరోగ్య ఉప కేంద్రాలకు భవనాలకు నిధులు కూడా మంజూరు కాగా భవన నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలని పంచాయతీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రజలకు ఆరోగ్య ఉప కేంద్ర భవనాలను అందుబాటులోకి



తీసుకురావడంలో చొరవ తీసుకోవాలని అన్నారు.రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో సైతం ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని జిల్లా వైద్య అదికారులతో సమీక్షలో తెలిపారు.జగిత్యాల నియోజకవర్గంలో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రజాప్రతినిధులు అధికారుల బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎమ్‌ఎచ్‌వో సమీయోద్దిన్,జిల్లా ప్రోగ్రాం అధికారి రవీంధర్,వైద్య అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాది,రాజకీయ,కుల సర్వేపై అడిషనల్ కలెక్టర్ బి.గౌతంరెడ్డి మున్సిపల్ కమీషనర్,తహశీల్దార్,ఎంఈవో, సిడిపివో,మెప్మా,ఏవో ఆధ్వర్యంలో ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం సోమవారం పట్టణంలో మెప్మా కార్యక్రమంలో ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహింస్తూ,ప్రతి కుటుంబానికి సంబందించి షెడ్యూల్ 1,2లోని 75 ప్రశ్నలతో కూడిన కుటుంబ వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని స్పష్టత,నిజాయితీతో కూడిన సమాదానాలను సేకరించాలన్నారు.హౌస్ లిస్టింగ్ అయిన వెంటనే వివరాలు నింపిన స్టిక్కర్‌ను ఇంటి గోడపై అతికించాలి.వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని వారికి



తెలియజేస్తూ,నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు,టీచర్లు,ఆర్‌పిలు,అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పత్తి రైతుల ఇక్కట్లు,ప్రారంభం కానీ పత్తి కొనుగోలు కేంద్రాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా చుట్టుప్రక్కల గ్రామీణ పత్తి రైతులు పత్తి విక్రయాలు విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మరోవైపు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం మరోవైపు కొనుగోలు నిబంధనలు కఠినతరం చేయడంతో పత్తి రైతులు వేరే మార్గం లేక దళారులకు అమ్ముకుంటూ ఆర్థికంగా నష్టపోతున్నామని దళారులకు విక్రయిస్తూ దాదాపుగా వెయ్యి రూపాయల వరకు నష్టం కలుగుతుందని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి రైతులకు లాభం చేకూరేలా చూడాలని కోరుతున్నారు.కాగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పంతొమ్మిది వేల ఎకరాల వరకు పత్తి పంటను సాగు చేయడం జరిగింది.



## గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ కొండూరు రవీందర్ రావు, తాజా మాజీ జడ్పిటిసి సభ్యులు చిటి లక్ష్మణ రావు, సెస్ డైరెక్టర్ కృష్ణ హరి, తిమ్మాపూర్ సింగల్ విండో ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు తషేక్, గోగూరి శ్రీనివాస్ రెడ్డి, చేపూరి రాజేశం గుప్తా, బండారి బాల్ రెడ్డి, పందిర్ల సుధాకర్ గౌడ్, మర్రి నారాయణ రెడ్డి, నిమ్మతుల అంజిరెడ్డి, గుడ్ల శ్రీనివాస్, దండు శ్రీనివాస్, సత్తయ్య, మేడిపల్లి దేవానందం, షేక్ గౌస్ బాయి, నంది కిషన్, మర్రి వెంకట్ రెడ్డి, సంజీవ రెడ్డి తదితరులున్నారు.



## జిల్లా మత్స్య శాఖ అధికారికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సౌజన్యను జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పిట్టల బాబు, జిల్లా నాయకులు శాలువాలతో సన్మానించారు. జిల్లా అధ్యక్షులు చొప్పరి రామచంద్రం, ఉపాధ్యక్షులు అంబటి శేఖర్, శ్రీను తదితరులు జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో నూతన మత్స్య శాఖ అధికారిని శాలువాతో సన్మానించారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన లంబ సాయులుకు 7వేల రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ శివరాం రెడ్డి సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ ల్యాగల సతీష్ రెడ్డి, బొమ్మనివేణి సత్యం, ముడుసు దేవారెడ్డి, పద్మారెడ్డి తదితరులున్నారు.

## తెనేటి విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో కాంగ్రెస్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎస్‌కె.సాహెబ్ ఇంటిలో ఇచ్చిన తెనేటి విందులో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె.గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, గంట అంజా గౌడ్, సమద్, ఒరుగంటి తిరుపతి, పెద్దిగారి శ్రీనివాస్, కోమిశెట్టి తిరుపతి, బొప్పాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులున్నారు.

## కలెక్టరేట్‌లో విద్యార్థుల తల్లిదండ్రుల వినతి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో తంగళ్ళపల్లి జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా తంగళ్ళపల్లి జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలోని గణిత ఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్‌ను బద్దెనపల్లి జడ్పిహెచ్‌ఎస్‌కు సర్దుబాటు చేయడం వల్ల విద్యార్థులు గణిత అభ్యసనంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యా ప్రగతిని ప్రోత్సహించడానికి తిరిగి ఆయననే తంగళ్ళపల్లి జడ్పిహెచ్‌ఎస్‌కు సర్దుబాటు చేసి, పిల్లల భవిష్యత్‌కు తోడ్పడాలని కోరారు. వినతి అందజేసిన వారిలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాముఖ్యత ఇచ్చి పరిష్కరించాలి





**- ప్రజావాణి ఫిర్యాదులు 22 - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ధరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ గౌతంరెడ్డితో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహారించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 22 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, జివాకర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధిక ప్రాధాన్యత ప్రజావాణి దరఖాస్తులకు ఇవ్వాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అధిక ప్రాధాన్యత ప్రజవాణి ద్వారా ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులకు ఇచ్చి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కరం చూపాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను సత్వర పరిష్కరం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులకు అదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ 112 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్డీవో రాజేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మద్దతు ధర పొంది పత్తి రైతులు ఆర్థికంగా బలపడాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన విప్**



**వేములవాడ, ప్రభాతవార్త:** పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, పత్తి రైతులు ప్రభుత్వం అందించే మద్దతు ధర పొంది ఆర్థికంగా బలడపాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి, సంకేపల్లిలో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి రైతులు దళారులకు తమ పంటను విక్రయమించవద్దని సూచించారు. జిల్లాలో ఇప్పటికే 200లకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని సేకరిస్తున్నామని, ధాన్యం నిల్వలకు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల్ పార్క్ వద్దనున్న గోదాంలను పరిశీలించామని తెలిపారు. ఇప్పటికే 18వేల కోట్ల రైతు రుణ మాఫీ చేసిందని, సాంతికేత సమస్యతో కొంత మందికి ఇంకా రుణ మాఫీ జరగలేదని, వారికి కూడా త్వరలోనే చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా కూడా త్వరలోనే పంపిణీ చేయనున్నామని తెలిపారు. జిల్లాలో పత్తి పండించిన రైతులు 8 నుంచి 12శాతం తేమతో తమ పరిధిలోని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తరలించి, విక్రయించాలని పేర్కొన్నారు. పత్తి క్వింటాల్‌కు 7,521 రూపాయలు, 8 నుంచి 12శాతం లోపు ఉన్న పత్తికి 7,200 నుంచి 7,445మద్దతు ధరగా సిసిఐ నిర్ణయించిందని తెలిపారు. ఈ సీజన్ ముగిసిన తర్వాత రైతుల పొలాలోని మట్టి పరీక్షలు చేయించి, దానికి అనుగుణంగా విత్తనాలు ఎంపిక, ఎరువుల వాడకం త్వరలో చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలా్ల మార్కెటింగ్ అధికారి ప్రకాష్, సిసిఐ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకు లు తదితరులున్నారు.






# రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం 3లక్షల 74వేల 703 రూపాయల వసూళ్లు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రామగుండంలోని సదానందం సినిమా థియేటర్ యాజమాని నుంచి 3లక్షల 74వేల 703 రూపాయలను వసూలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపరు. సదానందం సినిమా థియేటర్ ఆస్తి పన్ను గత 5 సంవత్సరాల నుంచి చెల్లించని కారణంగా రామగుండం కమిషనర్ ద్వారా వచ్చిన దరఖాస్తుకు రామగుండం తహశీల్దార్ కుమారస్వామి ద్వారా సంబంధిత సినిమా థియేటర్ ప్రతినిధులకు నోటీసులు జారీ చేసి, ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో రెవెన్యూ శాఖ ఆస్తిని స్వాధీనం చేసుకొని వేలం నిర్వహిస్తుందని నోటీసులు జారీ చేయడంతో సినిమా థియేటర్ ప్రతినిధులు బకాయిలో ఉన్న ఆస్తి పన్ను 3లక్షల 74వేల 703 రూపాయలను సోమవారం చెల్లించడం జరిగిందని, ఇదేవిధంగామరో 8 మంది ఉన్నారని, వారికి కూడా నోటీసులు జారీ చేశారని, వారు కూడా చెల్లించని పక్షంలో చట్ట ప్రకారం వారి ఆస్తులను స్వాధీన పర్చుకొని వేలం ద్వారా బకాయిలు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆస్తి పన్నుల బకాయిలున్న వారు చెల్లించాలని, లేకపోతే ఇదే విధంగా రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా పన్ను బకాయిలను వసూలు చేసేందుకు తహశీల్దార్‌లను రంగంలోకి దించుతామని కలెక్టర్ పేర్కొన్నారు.

## చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధిగా దాసరి తిరుపతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్టీపీసీకి చెందిన దాసరి తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయనకు సూచించారు. తనను చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్‌కు దాసరి తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

## అదనపు కలెక్టర్ బిఎస్ లతను మర్యాదపూర్వకంగా కలిసిన పిఆర్టీయు టిఎస్ జిల్లా నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బిఎస్ లతను మర్యాదపూర్వకంగా కలిసిన పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్‌రావు,యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, రాయికల్ మండల అధ్యక్షులు అంతడుపుల గంగరాజాంలు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బెల్ల బూదయ్య కుటుంబాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య సోమవారం పరామర్శించారు. బూదయ్య తల్లి రాజవ్వ ఆదివారం మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చారు. వారి వెంట సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నాయకులు పాపగారి వెంకటస్వామిగౌడ్, రాజు, రాగిశెట్టి నారాయణ, ఎగదండి స్వామి, యేల్లె బాలకృష్ణ, శ్రీగాధ గణేష్, రెడ్డిమల్ల రాజనర్సులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి వెళ్లే దారిని శుభ్రపరచాలని గ్రామస్తుల వినతి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ఎల్లమ్మ ఆలయానికి వెళ్లే దారిలో మురికి నీరుతో నిండి భక్తులకు ఇబ్బంది కలుగుతుందని, మురికి కాలువ సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు బుస్స లింగం, కృష్ణా రెడ్డి, గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మురికితో ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించి, భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## మత్స్యశాఖ డిఎఫ్ఓను మర్యాదపూర్వకంగా కలిసిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ పరశురాం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య శాఖ డిఎఫ్ఓగా బాధ్యతలు చేపట్టిన సౌజన్యను సిరిసిల్ల జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ కూనవేని పరశురాములు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని డిఎఫ్ఓకు సహకార సంఘం డైరెక్టర్ పరశురాములు విన్నవించారు.

## సెంట్రల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త.



1999-2000 సంవత్సరంలో సెంట్రల్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం గోదావరిఖనిలో జరిగింది. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు ఈ సమ్మేళనంలో పాల్గొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో ఆనాటి స్మృతులను నెమరువేసుకున్నారు. ఆట పాటలతో సరదాగా రోజంతా గడిపారు. అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు రామకృష్ణ, రాజు, ప్రకాష్, కిషన్, అశోక్, శ్రీధర్‌లను శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించచారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి శైలజ, కె.కవిత, నాగమల్లేశ్వరీ, దుర్గా, సిహెచ్.సుమలత, మంగ, శారద, జె.సరళ, వసంత, బత్తుల శ్రీనివాస్, ఎస్.నగేష్, కె.శ్రీనివాస్, పి.వంశీకృష్ణ, కె.కనకస్వామి, రవీందర్, కె.మనోహర్, ఎ.నాగరాజు, పి.లక్ష్మినారాయణ గౌడ్, ఓ.సతీష్, పి.గురుమూర్తి, ఈ.వేణు, జి.సదానందం, టి.శ్రీనివాస్, సిహెచ్.వేణు, ఎన్.రాజేంద్ర ప్రసాద్, పి.తిరుపతి, ఎ.శ్యాంసుందర్, ఎ.తిరుపతి, సిహెచ్.గోపాల్, కమలాకర్, సురేష్, ఓ.సంపత్, జక్కుల సతీష్, సంతోష్ రెడ్డి తదితరులున్నారు.

## బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో కార్పొరేట్ జిఎం సిపిపి ఎ.మనోహర్ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై, ఓబి తరలింపు, రక్షణ, సివిల్, పర్సనల్ సంబంధించిన అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియాకు వచ్చిన కార్పొరేట్ జిఎం సిపిపి ఎ.మనోహర్‌కు ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ఏరియా అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. అనంతరం సమీక్షలో మాట్లాడుతూ నవంబర్ మాసంలో సాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి తరలింపు ప్రణాళికల గురించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజంట్ చిలక శ్రీనివాస్, ఓసిపి 5 పిఓ చంద్రశేఖర్, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, మెనేజర్స్ అనిల్ గబాలే, రమేష్ కుమార్, అల్లావుద్దీన్, సర్వే అధికారులు వీరారెడ్డి తదితరులున్నారు.

## హైదరాబాద్‌లో మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ బయలు దేరిన తంగళ్ళపల్లి మండల మాజీ సర్పంచ్‌లను హైదరాబాద్ జూబ్లీ హిల్స్ పెద్దమ్మ తల్లికి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన మండల మాజీ సర్పంచ్‌లను పోలీసులుఅడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. న్యాయమైన సర్పంచ్‌ల డిమాండ్లను ప్రభుత్వం అణిచివేయడం సరికాదని అన్నారు. వెంటనే బిల్లులు చెల్లించి సర్పంచ్‌ల కుటుంబాలను కాపాడాలని అన్నారు. అరెస్టయిన వారిలో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు మాట్ల మధు, వలకొండ వేణుగోపాల రావు, కొయ్యడ రమేష్, సురభి సరిత, నవీన్ రావు, ఎల్లవ్వ, నాంపల్లి, గణప శివ జ్యోతి, పరశురాములు, ఉమ రాజ్, రవీందర్, బాలయ్య, నందగిరి నర్సయ్య, ముదారి పోచయ్య తదితరులున్నారు

## విద్యార్థుల సమస్యలు పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పటి ్టంచుకోవడం లేదని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయబోమని ప్రకటిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో సిఎం వైఫల్యం చెందారని, అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న విద్యా వ్యవస్థలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందని, విద్యా శాఖ తన వద్దే ఉంచుకొని కనీసం ఇంత వరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించని పరిస్థితిలో సిఎం ఉన్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కౌన్సెల్ సమావేశం జిల్లా కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి అజాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా నిర్మాణ బాధ్యులు తాంద్ర సదానందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మణికంఠ రెడ్డి, తాంద్ర సదానందంలు మాట్లాడారు. రాష్ట్ర సిఎం ఆనాడు పిసిసి అధ్యక్షుని హోదాలో చెప్పిన మాటలకు, నేడు ముఖ్యమంత్రిగా చేస్తున్న విధానాలకు పొంతన లేదని, గడిచిన పది సంవత్సరాల కాలంలో గత పాలకులు విద్యా రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారని, వారి వైఖరి కారణంగా విద్యార్థి, యువత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవచ్చనే భావనతో కాంగ్రెస్ గెలుపు కోసం పని చేశారని, కానీ నేడు అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత పాలకుల వలే వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

## మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంతో నూతన ఉత్తేజం

**- ఇదే స్ఫూర్తితో ఏకతాటిపై నడుద్దాం**

**- కాపుల నేతలు మహేందర్, సంజీవ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం ద్వారా తమ ఐక్యత చాటి చెప్పిటన్లు, ఇదే స్ఫూర్తితో రాష్ట్రమంతా కాపులు కలిసి కట్టుగా ఉండాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్ అన్నారు. పెద్దపల్లి మండలం రాగినేడులో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనంతో రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపులు ఐక్యతతో కలిసి మెలసి ఉన్నారని సందేశం ఇచ్చామని అభిప్రాయపడ్డారు. మున్నూరు కాపుల హక్కులు సాధించుకోవడానికి ఐకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసిన ప్రతీ ఒక్క కుల బాంధవునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి ఇమ్మడి శెట్టి మోహన్ పటేల్, రాష్ట్ర సోషల్ మీడియా ఎర్రం సంజీవ్ పటేల్, జిల్లా అధ్యక్షుడు అనుమాల మహేష్ పటేల్, తొగరి సురేష్ పటేల్ తదితరులున్నారు.

## 83 క్వార్టర్ల కూల్చివేత పనులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని అభివృద్ధిలో భాగంగా సెక్టార్ 1 పరిధిలోని 83 క్వార్టర్లను సంబంధిత అధికారులు, సిబ్బంది కూల్చి వేసే పనులు చేపట్టడం జరుగుతుందని సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్వార్టర్స్ కూల్చివేతకు సహకరిస్తున్న వివిధ రాజకీయ నాయకులకు, సంబంధిత క్వార్టర్స్‌లో అధికారికంగా నివాసముండే సింగరేణి ఉద్యోగులు, దుకాణాలు కలిగి ఉండి కూల్చివేతకు సహకరిస్తున్న వ్యాపారులకు ఈ సందర్భంగా జిఎం కృతజ్ఞతలు తెలిపారు. సహకరిస్తున అన్ని వర్గాల వారికి నష్టం కలగకుండా తగిన విధంగా న్యాయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.